రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అతి స్వల్ప కాలంలోనే అత్యధిక మంది పాఠకుల మన్ననలు పొందుతూ ముందుకు దూసుకెళ్తున్న క్విక్ టుడే దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను

అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం

EDITOR:
G.BUCHI REDDY
8125972476



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY తెలుగు దినపత్రిక




క్విక్ టుడే దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించండి..
8125972476




మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 159 | గురువారం | 05-03- 2026 | వెల: 3 రూ./- | పేజీలు : 8

MALKAJGIRI | Volume: 3 | Issue: 159 | Thursday | 05-03- 2026 | Price: ₹3/- | Pages: 8


# ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనాపై అటాక్

శ్రీలంక తీరంలో దాడి చేసిన అమెరికా
180 సిబ్బందితో వెళ్తున్న నౌక
87 మంది మృతదేహాలు స్వాధీనం
32 మందిని రక్షించిన శ్రీలంక నేవీ అధికారులు
టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు
ఇరాన్‌కు చెందిన యాక్-130 యుద్ధ విమానం కూల్చివేత
ఇజ్రాయెల్ దాడులకు దీటుగా ఇరాన్ బాంబులు
టెహ్రాన్ ప్రార్థనా మందిరంలో ఖమేనీ భౌతిక కాయం
మూడ్రోజుల పాటు ప్రజల సందర్శనకు అనుమతి





**టెహ్రాన్, మార్చి4:**
పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక తీరంలో ఇరాన్‌కు చెందిన యుద్ధనౌక ఐరిస్ దెనాపై అమెరికా దాడి చేసింది. ఈ ఘటనలో 87 మంది మృతి చెందారు. 180 సిబ్బందితో వెళ్తున్న ఈ నౌక నుంచి తొలుత 101 మంది గల్లంతు కాగా, 72 మంది గాయపడ్డారు. ఇందులో 87 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు శ్రీలంక నేవీ అధికారులు వెల్లడించారు. మరో 32 మందిని రక్షించినట్లు చెప్పారు. బ్రెజిల్, సౌతాఫ్రికాలోని ఇతర పోర్టులకు వెళ్లి వస్తున్న ఐరిస్ డెనా, గత నెల 17న విశాఖలో జరిగిన ఐఎఫ్ఆర్‌లో పాల్గొంది. అనంతరం ఇరాన్‌కు తిరుగు ప్రయాణమైంది. ఈ క్రమంలోనే శ్రీలంకలోని గాలే మీదుగా వెళ్తున్న

మిగతా 2లో

## ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా?

అధికార మార్పిడి జరిగిందని ప్రచారం
అధికారికంగా వెల్లడించడమే తరువాయి



4

## భారీగా పతనమైన రూపాయి

ఇరాన్ యుద్ధ సంక్షోభం



**న్యూఢిల్లీ, మార్చి4:**
ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పతనమైంది. ముడి చమురు ధరలు

మిగతా 2లో



## అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

నక్సల్స్ లొంగుబాటు తదితర విషయాల ప్రస్తావన
మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి లొంగుబాటుపై చర్చ
సీఎంను, డీజీపీ బృందాన్ని అభినందించిన కేంద్ర హోంశాఖ మంత్రి

**న్యూఢిల్లీ, మార్చి4:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. బుధవారం రాత్రి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అందుకోసం అమిత్ షా నివాసానికి ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించినట్లు తెలుస్తోంది. సీఎం వెంట తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, ఎసఐబీ ఐజీ సుమతి, ఇంటెలిజెన్స్ అదనపు

మిగతా 2లో



## రాజ్యసభకు నితీశ్ కుమార్?

బీహార్ రాజకీయాల్లోకి తనయుడి రాక

**పాట్నా, మార్చి4:**
బిహార్ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయని తెలుస్తోంది. తాజా ప్రచారం చూస్తుంటే ఔననే అనిపిస్తోంది. బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ సీఎం పదవికి రాజీనామా చేసి, రాజ్యసభకు వెళ్లబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే

మిగతా 2లో

## ప్రాజెక్టుల భూసేకరణకు రూ.ఐదువేల కోట్లు

జూన్ 2 నాటికి భూసేకరణ పూర్తి
సింగూర్ డ్యామ్ భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు
పాలెం వాగు ప్రాజెక్ట్ గేట్లు, రెగ్యులేటర్ సమస్యలను పరిష్కరిస్తా
ప్రాజెక్ట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో వెళ్లి సమీక్షించండి
అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు
ప్రాజెక్టులపై మంత్రులు, అధికారులతో సచివాలయంలో సమీక్ష



**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**
సింగూర్ డ్యామ్ భద్రత ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరానికి ప్రాణాధారంగ నిలిచిన సింగూర్ ప్రాజెక్టు పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. స్వయంగా తాను సింగూర్ ప్రాజెక్టును సందర్శించి పరిస్థితిని పూర్తిస్థాయిలో సవిÖక్షిస్తానని ఆయన ప్రకటించారు. బుధవారం ఉదయం సహచర మంత్రులు పొంగులేటి

మిగతా 2లో



## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు

విమానాశ్రయంలో స్టబ్‌కు ఘనంగా స్వాగతం

**న్యూఢిల్లీ, మార్చి4:**
ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ భారత్ విచ్చేశారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఆయన ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆధ్వర్యంలోని బ ◌ందం ఘన స్వాగతం పలికింది. గార్డ్ ఆఫ్ ఆనర్ లభించింది. స్టబ్‌తోపాటు ఫిన్‌లాండ్‌కు చెందిన పలువురు కీలక నేతలు, అధికారులు కూడా ఇండియా

మిగతా 2లో



## ఘనంగా విజయ్, రష్మిక రిసెప్షన్ వేడక

హాజరైన సినీ, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**
విజయ్ దేవరకొండ– రష్మిక వెడ్డింగ్ రిసెప్షన్ బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తుల్లో విరోష్ జోడీ మెరిసింది. చేతిలో చెయ్యి వేసుకుని హాజరైన ఇచ్చిన ఈ

మిగతా 2లో

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

త్వరలోనే వివరాలు బయట పెడతాం
జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను పక్కన పెట్టారు
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**
యంగ్ ఇండియా స్కూల్స్‌లో జరిగిన అవినీతి అంతా ఇంతా కాదు.. అన్ని ఆధారాలు ఉన్నాయి. త్వరలో అన్ని బయట పెడుతానని

మిగతా 2లో




## జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్

క్యాతన్‌పలల్లిలో మంత్రి వివేక గూండాగిరీ
మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు

7

## కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక

నాలుగు దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
విద్యాశాఖలో ఐటీతో పాటు ఏఐ వినయోగం



మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు
పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు

3

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
గురువారం 5 మార్చి 2026
quicktodaynews.com


తరువాయి పేజీ..



# అమిత్ షాతో సీఎం రేవంత్ భేటీ

డైరెక్టర్ విజయ్ కుమార్ ఉన్నారు. ఇటీవల పలువురు మావోయిస్టు అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి తదితరులు తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఈ విషయాన్ని సిఎం రేవంత్, డిజిపిలు కేంద్రహోంమంత్రి అమిత్ షాకు వివరించినట్లు తెలుస్తోంది. తెలంగాణకు సంబంధించి నక్సల్స్ నిర్మూలన జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా సిఎం రేవంత్‌ను, డిజిపి బృందాన్ని అభినందించారు. దేశంలో మావోయిస్టులు నిర్మూలించేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యం ఆపరేషన్ కగార్ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. మార్చి మొదటి వారంలో అగ్రనేతలంతా ఒకేసారి తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. అలాగే మావోయిస్ట్ పార్టీ కార్యదర్శి గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు నేపాల్‌లో ఉన్నారంటూ వార్త కథనాలు వెలువడ్డాయి. ఆయన ప్రస్తుతం వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారని సదరు కథనాల్లో స్పష్టం చేశారు. ఆయన్ని స్వదేశం తీసుకొచ్చేందుకు తెలంగాణ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారాంటూ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు దశాబ్దాలుగా అజ్ఞాతంలో ఉన్న గణపతి లొంగిపోవాలంటూ ఆయన సోదరుడు ఇప్పటికే మీడియా ద్వారా కోరిన విషయం విదితమే. ఈ మావోయిస్ట్ అగ్రనేతలు ఆసిఫాబాద్ అడవుల్లో పోలీసులు ఎదుట లొంగిపోయారు. వీరి లొంగుబాటులో తెలంగాణ పోలీసులు అత్యంత కీలకంగా వ్యవహరించారనే ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో డీజీపీతోపాటు సుమతి, విజయ్ కుమార్‌లను అమిత్ షా స్వయంగా అభినందించారని తెలుస్తోంది.

# భారీగా పతనమైన రూపాయి


పెరగడంతో బుధవారం అమెరికా డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 67 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 92.16కు చేరింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో భారీ అమ్మకాలు, విదేశీ ఇన్వెస్టర్లు నిధులను ఉపసంహరించుకోవడమే భారత కరెన్సీ పతనానికి కారణమని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. రూపాయి విలువ పతనం వల్ల విదేశీ నిధులు తరలిపోయి కంపెనీల లాభాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో బంగారం, వెండితో పాటు డాలర్ ప్రాబల్యంతో స్టాక్ మార్కెట్లు కూడా భారీ స్థాయిలో పతనమయ్యాయి. మూడు రోజులుగా వరుస నష్టాలతో డీలాపడిన భారతీయ స్టాక్ మార్కెట్లు.. నాలుగో రోజూ తీవ్ర నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయంగా ముదురుతున్న యుద్ధ మేఘాలు దేశీయ స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ఇవాళ ట్రేడింగ్‌లో దలాల్ స్ట్రీట్ చరిత్రలో నిలిచిపోయే భారీ పతనాన్ని చవిచూసింది. ఓ దశలో 1,700 పాయింట్ల మేర క్షీణించిన సెన్సెక్స్.. చివరకు కాస్త కోలుకుని 1122 పాయింట్ల నష్టంతో గట్టెక్కింది. ఉదయం 78525 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్(క్రితం రోజు ముగింపు 80,238) ఇంట్రాడేలో 78,443 కనిష్ఠ స్థాయికి చేరింది. చివరకు 79,116 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఓ దశలో 500 పాయింట్ల పతనాన్ని చవిచూసి.. చివరకు 385 పాయింట్ల నష్టంతో 24,480 వద్ద ముగిసింది. దీంతో ఇన్వెస్టర్ల లక్షల కోట్ల సంపద ఆవిరైంది. కొద్ది రోజుల కిందటే 91 రూపాయల మార్కును దాటిన రూపాయి విలువ.. అనతి కాలంలోనే 92ను కూడా దాటడం ఆందోళనకర అంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించే అంతర్జాతీయ లావాదేవీలన్నీ డాలర్ విÖదే ఆధారపడి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువ 90ని దాటడంతో దేశ ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టే అవకాశముంది. గతంలో ఎప్పుడూ ఇంత భారీ స్థాయిలో రూపాయి విలువ పతనమవ్వలేదు. ఈ యుద్ధం మరికొన్ని రోజులపాటు ఇలాగే కొనసాగితే మార్కెట్లు మరింత కుంగిపోయే ప్రమాదం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి అడుగు వేయాలని హెచ్చరిస్తున్నారు.

# రాజ్యసభకు నితీశ్ కుమార్?

బిహార్ రాజకీయాల్లో సంచలనం రేగడం ఖాయం. ప్రస్తుతం ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొలువుదీరి ఉంది. బిహార్‌లో నితీష్ కుమార్ (జేడీయూ) సీఎంగా కొనసాగుతున్నారు. ఒప్పందంలో భాగంగా ఆయనకు సీఎం పదవి దక్కింది. కానీ, కూటమిలోని బీజేపీకి ఎక్కువ అసెంబ్లీ స్థానాలున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకుగాను ఎన్డీయేకు 202 సీట్లున్నాయి. అందులో అత్యధికంగా బీజేపీకి 89, ఆ తర్వాత జేడీయూకు 85, కూటమిలోని మిగతా పార్టీలకు 28 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ తప్పుకొంటారనే ప్రచారం జరుగుతోంది. ఆయనను రాజ్యసభకు పంపాలని జేడీయూ, బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం దీనికి కావాల్సిన ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. జేడీయూ కూడా దీనిపై అంగీకారం తెలిపింది. రాజ్యసభకు నితీష్ నామినేషన్ వేసేందుకు తగిన పత్రాలు కూడా సిద్ధమయ్యాయి. ఆయన సంతకం పెడితే చాలు.. నామినేషన్ వేసేందుకు రంగం సిద్ధమైంది. బిహార్ నుంచి జేడీయూ తరపున రెండు రాజ్యసభ స్థానాలకు అవకాశం ఉంది. అందులో రామనాథ్ ఠాకూర్‌ను ఒక అభ్యర్థిగా ఖరారు చేశారు. రెండో అభ్యర్థి విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ రెండో స్థానంలోనే నితీష్ రాజ్యసభకు వెళ్లే అవకాశం ఉంది. నితీష్ దీనికి పూర్తిగా అంగీకరిస్తే గురువారం నాడే నామినేషన్ దాఖలు చేస్తారు. ఇదే జరిగితే నితీష్ బిహార్‌లో చేపట్టబోయే మలిదశ 'సమ▦ద్ధి యాత్ర' వాయిదా పడొచ్చు. ఈ యాత్ర ఈ నెల 8న ప్రారంభం కావాలి. నితీష్ రాజ్యసభకు వెళ్తే సీఎం పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో బిహార్‌కు కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకోవాలి. ఈసారి ఆ స్థానాన్ని కూటమిలో అత్యధిక స్థానాలున్న బీజేపీ తీసుకుంటుంది. ఆ పార్టీ అభ్యర్థి నూతన సీఎం అవుతారు. రాష్ట్ర రాజకీయాల నుంచి నితీష్ జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనుకోవడం కూడా ఆయన రాజ్యసభకు వెళ్లాలని నిర్ణయించుకోవడానికి కారణమని తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఆయన కుమారుడు రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్నారని కూడా తెలుస్తోంది. అందుకే ఆయన జాతీయ రాజకీయాలకు దగ్గరవుతున్నారని ప్రచారం.

# ఇరాన్ యుద్ధనౌక ఐరిస్ దేనాపై అటాక్

సమయంలో యుద్ధ నౌకపై దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఐరిస్ డెనాకు రక్షణగా ఐరిస్ మక్రాన్, మరో రక్షణనౌక కూడా ఉన్నట్లు సమాచారం. 32 మందిని కాపాడి ఆస్పత్రికి తరలించినట్లు శ్రీలంక నేవీ పేర్కొంది.



## ఇరాన్ యుద్ధవిమానం కూల్చివేత

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై వైమానికి దాడులతో ఇజ్రాయెల్ బుధవారం భీకరంగా విరుచుకుపడింది. ఇరాన్‌కు చెందిన యాక్-130 యుద్ధ విమానాన్ని టెహ్రాన్ గగనతలంలో ఇజ్రాయెల్ అడ్వాన్స్‌డ్ ఎఫ్`35 యుద్ధవిమానం కూల్చేసింది. ఎఫ్`35 ఫైటర్ జెట్ ఒక మానవ సహిత శత్రు విమానాన్ని గగనతలంలో కూల్చివేయడం ఇదే తొలిసారని ఇజ్రాయెల్ రక్షణ దళం తెలిపింది. ఇజ్రాయెల్ ఎఫ్`35 స్పెషల్ వెర్షన్ యుద్ధ విమానాన్ని అమెరికా డిఫెన్స్ కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ నిర్మించింది. ప్రపంచంలోని అత్యంత అడ్వాన్స్‌డ్ యుద్ధవిమానాల్లో ఇది ఒకటిగా చెబుతారు. రాడార్‌లు కనిపెట్టడానికి వీలులేని విధంగా ప్రత్యేక ఫీచర్స్‌తో దీన్ని రూపొందించారు. ప్రత్యేకమైన ఆకారంలో, ఇంటర్నల్ వెపన్స్ స్టోరేజీ, సెన్సార్లు, ఫ్యూయెల్ సిస్టమ్ కలిగి ఉంటుంది. కాగా, యాక్`130ను రెండు సీట్లతో ట్రైనింగ్, లైట్ కంబాట్ జెట్‌గా రష్యా రూపొందించింది.

## ఇరాన్ ప్రతీకార దాడులు..

ఇజ్రాయెల్‌తో సహా గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై డజన్ల కొద్దీ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ క్షిపణులు సౌదీలోని ఎంబసీని, దుబాయ్‌లోని యూఎస్ కాన్సలేట్‌ను ఢీకొట్టాయి. ఖతార్‌లోని అల్ ఉదేద్ ఎయిర్‌బేస్‌పై కూడా ఇరాన్ క్షిపణి దాడి జరిగింది. కెర్మాన్ సిటీ శివార్లలో ఇజ్రాయెల్‌కు చెందిన హెర్మేస్ డ్రోన్‌ను కూల్చేసినట్టు కెర్మాన్ ప్రావిన్స్‌లోని ఐఆర్‌జీసీ ప్రాంతీయ విభాగం తెలిపింది. గత 24 గంటల్లో మూడు హెర్మేస్ డ్రోన్‌లను కూల్చేసినట్టు ప్రకటించింది. మధ్యప్రాచ్యంలోని ఇరాక్ 'ఎర్బిల్ బేస', కువైట్‌లోని అలీ అల్ సలేమ్ ఎయిర్‌బేస్, అరిఫ్‌జాన్ ఎయిర్ బేస్ సహా అమెరికా సైనిక స్థావరాలపై ఇంతవరకూ 230 డ్రోన్లు పేల్చినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ గత శనివారంనాడు టెహ్రాన్‌పై దాడులు ప్రారంభించినప్పటి ఇంతవరకూ ఇరాన్‌లో 800 మంది వరకూ ప్రాణాలు కోల్పోయినట్టు అధికారులు చెబుతున్నారు. కాగా, ఐదు రోజుల్లో ఇరాన్‌లోని 1,700 లక్ష్యాలపై దాడులు చేసినట్టు యునైటెడ్ స్టేట్స్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. వీటిలో నావికాదళ నౌకలు, సబ్‌మెరీన్లు, యాంటీ షిప్ క్షిపణి వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు కూడా ఉన్నాయని వెల్లడించింది. కాగా, ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అల్ ఖమేనీకి ప్రజలు బుధవారం రాత్రి నుంచి మూడు రోజులు నివాళులు అర్పించనున్నాయి. పేటికలో ఉంచిన ఆయన మ▦తదేహాన్ని టెహ్రాన్‌లోని ప్రార్థనా మందిరంలో ఉంచనున్నారు.

## ఘనంగా విజయ్, రష్మిక రిసెప్షన్ వేడక

జంట.. తొలుత అతిథులను పలకరించి, తర్వాత సెలబ్రేషన్స్‌లో పాల్గొంది. ఓ హోటల్‌లో ఏర్పాటైన ఈ వేడుకకు సినీ, రాజకీయ తదితర రంగాల ప్రముఖులు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సతీమణి గీత, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, టాలీవుడ్ నుంచి చిరంజీవి, వెంకటేశ్, అక్కినేని నాగార్జున దంపతులు, నాగచైతన్య, రామ్‌చరణ్ దంపతులు, నాని కుటుంబం, నవీన్ పొలిశెట్టి, దర్శకుడు సుకుమార్ ఫ్యామిలీ, నిర్మాత దిల్‌రాజు ఫ్యామిలీ, నమ్రతా శిరోద్కర్, ఆమె కుమార్తె సితార, రాధిక`శరత్‌కుమార్ దంపతులు, హాజరయ్యారు. విజయ్`రష్మిక వివాహం ఫిబ్రవరి 26న ఉదయ్‌పూర్‌లో జరిగిన సంగతి తెలిసిందే. తరవాత వారి సొంతూరులో సత్యానారయాణ వ్రతం నిర్వహించారు. తరవాత అభిమానులకు పార్టీ కూడా ఇచ్చారు.

## భారత్ చేరుకున్న ఫిన్‌లాండ్ అధ్యక్షుడు



చేరుకున్నారు. స్టబ్ తన పర్యటన సందర్భంగా ఇండియాతో కీలక ఒప్పందాలు చేసుకుంటారు. ఈ మేరకు అనేక అంశాలపై చర్చలు జరపనున్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు, వ్యాపారం, వాణిజ్యం, సాంకేతిక రంగంలో సహకారం వంటి అంశాల్లో ఒప్పందాలు జరుగుతాయి. స్టబ్స్.. ఈ చర్చల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. అలాగే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి రాధాక▦ష్ణన్‌తో కూడా సమావేశమవుతారు. స్టబ్స్ ఇండియాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ విÖడియా వేదికగా స్పందించారు. స్టబ్స్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. స్టబ్స్ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఉపయోగపడుతుందని, గురువారం ఆయనను కలుసుకునేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానని పేర్కొన్నారు. భారత పర్యటనపై స్టబ్ కూడా ప్రత్యేకంగా స్పందించారు. భారత పర్యటనపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములను కలుసుకోబోతున్నట్లు వెల్లడించారు. గురువారం సాయంత్రం విÖడియాతో మోదీ, స్టబ్ మాట్లాడుతారు. ఫిన్‌లాండ్ ప్రధాని పెa`టటెరి ఒర్పో ఇటీవలే ఇండియాలో పర్యటించారు. న్యూఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇక.. ఇండియా, ఫిన్‌లాండ్ మధ్య చాలాకాలంగా స్నేహపూర్వక సంబంధాలున్నాయని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ అన్నారు.

## యంగ్ ఇండియా స్కూల్స్ టెండర్లలో అవినీతి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రభుత్వ పనితీరుపై హరీష్ రావు విÖడియాతో మాట్లాడుతూ.. యంగ్ ఇండియా స్కూల్స్‌లో ఎవరికి ఎక్కువ టెండర్లు ఇచ్చారో అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. పరిపాలనలో ముఖ్యమంత్రికి పట్టు రావడం లేదని.. మేము ప్రతిపక్షంగా సక్సెస్ అయ్యామని పేర్కొన్నారు. ఖమ్మంకు కేటీఆర్ వెళ్లారు.. ఇప్పుడు స్థలాలు ఇస్తాం.. ఇండ్లు కట్టిస్తాం అన్నారు. నేను శారదా పీఠం వెళ్లాను.. అది ఆపుతున్నాం అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వెళ్లాం. వెంటనే ముఖ్యమంత్రి కూడా వెళ్లారు. హెల్త్ సిటీకి వెళ్లాం ప్రతి దానికి మేము వెళ్లాక స్పందిస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. జర్నలిస్టుల హెల్త్ స్కీంను గాలికి వదిలేశారని.. మేము ఉన్నప్పుడు ప్రత్యేక జీవో ఇచ్చాం. ఉద్యోగులకు ఎలా ఉండేదో అలానే జర్నలిస్టులకు ఉండేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మేనల్లుడి మనుషులు నియో పోలీస్‌లో అక్రమ మైనింగ్ చేస్తున్నారు. మొబైల్ క్రషింగ్ ప్లాంట్‌కు మాత్రమే నిబంధనలుండగా ఫిక్స్డ్ క్రషింగ్ ప్లాంట్ నియోపోలీస్‌లో పెట్టారు. ల్యాండ్ లీజుకు ఇస్తే 6 నుంచి 7 శాతం ఫీజు కట్టాలి. లెటర్‌లో పది ఎకరాలు ఇస్తే 15 ఎకరాల్లో మైనింగ్ జరుగుతోందని.. 15 లక్షల క్యూబిక్ విÖటర్ల బండకు ఫీజు ఎగ్గొట్టారని హరీష్ రావు ఆరోపించారు. అక్కడ రెడీమిక్స్‌కు పర్మిషన్ లేదన్నారు.

## ప్రాజెక్టుల భూసేకరణకు రూ.ఐదువేల కోట్లు



శ్రీనివాసరెడ్డి, ధనసరి అనసూయ సితక్క,వివేక్ వెంకటస్వామి లతో కలసి డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో ఆయన నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో ఉన్నత స్థాయిలో సవిÖక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జంటనగరాలకు తాగునీటిని సరఫరా చేస్తూ, పరిసర ప్రాంతాలకు సాగునీరూ అందిస్తున్న సింగూర్ ప్రాజెక్టును పరిరక్షించడంతో పాటు పునరుద్ధరణ విషయంలో ఎటువంటి రాజీ ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. జాతీయ ఆనకట్ట భద్రతా సంస్థతో పాటు, రాష్ట్ర అధికారుల నుంచి భద్రతా పరిస్థితిపై హెచ్చరికలు వచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించేందుకు తక్షణ సాంకేతిక జోక్యాలు, నీటిమట్టం దిగువన అండర్‌వాటర్ పరిశీలనలు, మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యామ్ పై 2025 మధ్యకాలం నుండే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద▦ష్టి సారించిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో నిర్వహించిన అంచనాల్లో ఎంబాంక్మెంట్‌లో చీలికలు, స్లోప్ ఎరోషన్, రివెట్‌మెంట్ నష్టం, ప్లంజ్ పూల్ సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఇవి దిగువ ప్రాంతాల్లో వరద ముప్పుకు దారితీసే అవకాశాలపై ఆందోళనలు రేకెత్తించాయన్నారు. 29.91 టీఎంసీల స్థూల సామర్థ్యం గల ఈ రిజర్వాయర్ ప్రతీ సంవత్సరం హైదరాబాద్‌కు 6,7 టీఎంసీల నీటిని సరఫరా చేస్తోందని ఆయన తెలిపారు. డ్యామ్ భద్రత విషయంలో పూర్తి బలోపేతం జరిగే వరకు అధిక ప్రమాదం కలిగించే ఆపరేషన్లు నిలిపివేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బండ్ దిగువన నీటిని పూర్తిగా వదలకుండా దాగి ఉన్న నష్టాలను గుర్తించేందుకు సోనార్ పరీక్షలు మరియు అండర్‌వాటర్ సర్వేలు చేపట్టి 2,3 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. త్వరలోనే స్వయంగా ఆనకట్టను సందర్శిస్తానని ప్రకటించిన ఆయన, ఒకే సీజన్‌లో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు, పంటల విరామం రాకుండా చూడాలన్నారు. ఇదే సమయంలో సింగూర్ కాలువ లైనింగ్ పనుల పురోగతిని కూడా మంత్రి సవిÖక్షించారు. మొత్తం 13 కి.విÖ.లో 9 కి.విÖ. పూర్తయ్యాయి; మిగిలిన 4 కి.విÖ.ను అత్యవసరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గత ఆగస్టులో నిల్వలను భద్ర పరిమితులకు కట్టడి చేసి, నియంత్రిత నీటి విడుదలలు ప్రారంభించినప్పుడు ఆనకట్టపై ముప్పు స్థాయి పెరిగిందని, డిసెంబర్ నాటికి దశలవారీగా ములుగు జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాలెం వాగు గేట్లు,రెగ్యులేటర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పాలెంవాగు పరిస్థితిని క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి నివేదికను సమర్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలకు గాను అవసరమైన భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 5,000 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. జూన్ 2 వ తేదీ వరకు భూసేకరణ పూర్తి చేయాలని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన సింగూరు ప్రాజెక్టు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, ఇరిగేషన్ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఈ. శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, , ఇంజనీరింగ్ శాఖ ముఖ్య అధికారులతో ఉన్నత స్థాయి సవిÖక్ష సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన సింగూరు డ్యాం సేఫ్టీ పై రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ ఉత్తమ్ కుమార్ రెడ్డి వివేక్ వెంకటస్వామిలు చర్చించారు. డ్యామ్ సేఫ్టీ ప్రభుత్వానికి ఎంతో ప్రాధాన్యత అంశం అన్నారు. నేషనల్ డ్యామ్ సెక్యూరిటీ సంస్థ రూపొందించిన నిబంధనల మేరకు సింగూర్ డ్యాం ను పరిరక్షించాలని మంత్రులు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. సింగూరు డ్యామ్ సేఫ్టీ నిర్మాణ పనులపై టెక్నికల్ కమిటీని నియమించాలని మంత్రులు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఆందోల్ నియోజకవర్గం లో 40 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్దారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులను శరవేగంగా రూపొందించి ప్రభుత్వానికి అందజేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను మంత్రులు ఆదేశించారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

గురువారం 5 మార్చి 2026 quicktodaynews.com





## వేట్లపాలెం ఘటనలో మరోకరు మృతి

### 25కు చేరిన మృతుల సంఖ్య

**కాకినాడ, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన పేలుడులో మృతుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. పంట పొలాల మధ్య నెలకొల్పి తయారీ కేంద్రంలో ఫిబ్రవరి 28న ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది సజీవ దహనం కాగా మరో 15 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రుల పాలయ్యారు. ఈ ఘటనలో బుధవారం కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వీర శ్రీను (39) అనే వ్యక్తి మృతి చెందారు. దీంతో ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 25కు చేరింది. మంగళవారం ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లోవరాజు మరణించిన విషయం విదితమే. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మిగిలిన ఐదుగురు క్షతగాత్రులకు వైద్య సేవలు కొనసాగుతున్నాయి. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## భార్య కాపురానికి రాకపోవడంతో ఆవేదన

### పురుగుల మందు తాగా భర్త ఆత్మహత్య

**పెద్దపల్లి, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

కమాన్ పూర్ మండలం పేరపల్లి గ్రామానికి చెందిన చెప్యాల దేవేందర్ (38) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారిలో గల గుండారం గ్రామ శివారులోని పత్తి చేసులో ఈ దారుణానికి పాల్పడ్డాడు. పోలీసులు, కుటుంబ, సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగరేణి సంస్థ ఆర్జీ`3 పరిధిలోని సెంటినరిరాలనీ నర్సరీలో ఔట్ సోర్సింగ్ విభాగంలో పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మంగళవారం రాత్రి దేవేందర్ పేరపల్లిలోని తన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే గుండారం శివారులోని ఓ పత్తి చేసులో దేవేందర్ మృతదేహం కనిపించింది. దేవేందర్ గత 15 ఏళ్ల క్రితం పేరపల్లి గ్రామానికి చెందిన మల్లేశ్వరి అనే యువతిని ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు ఆశీష్, కుమార్తె కీర్తన ఉన్నారు. భార్య, భర్త మధ్య రెండేళ్లుగా విభేదాలు జరుగుతున్నాయి . ఏడాదిగా ఇద్దరి పిల్లలతో కలిసి తన తల్లిగారింటికి మల్లేశ్వరి వెళ్లిపోయింది. అప్పటి నుండి దేవేందర్ మానసికంగా కుంగిపోయి మద్యానికి బానిసై మంగళవారం ఈ అఘాత్యానికి పాల్పడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోళ్లు చేయాలి

### పంటలు పండించినా కొనుగోళ్లు లేక రైతుల ఆందోళన

### మాజీమంత్రి హరీష్ రావు

**సిద్దిపేట, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణలో అవసరమైన అన్ని ప్రాంతాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు కాంగ్రెస్ పాలనలో కష్టాలు తప్పడం లేదని అన్నారు. షాపుల్లో ఇవ్వాల్సిన యూరియా యాపుల్లో ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించిన రేవంత్ సర్కార్ విఫలమయ్యిందని అన్నారు. కోతల దశకు వచ్చినా పంట పెట్టుబడి సాయం ఇవ్వలేని దుస్థితికి చేరిందని పేర్కొన్నారు. కనీసం పండించిన పంటైనా అమ్ముకుందా మంటే కొనుగోలు కేంద్రాల ఏర్పాటులోనూ అదే నిర్లక్ష్యం, వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుందని వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, ఆరేపల్లి (అక్కెనపల్లి) గ్రామంలో సుమారు 350 ఎకరాల్లో మక్క సాగు చేస్తున్న రైతులు ప్రతి ఏటా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తోందని అన్నారు. అనేక జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమవడం, అసలు ఏర్పాటు చేయక పోవడం, చెల్లింపులు ఆలస్యం కావడం, రవాణా సదుపాయాల లేమి వంటి సమస్యలు రైతులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని హరీష్‌రావు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లించి మక్కలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆందోళన కలిగిస్తున్న టీనేజ్ ప్రెగ్నెన్సీలు

### మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

**విజయవాడ, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

రాష్ట్రంలో టీనేజ్ ప్రెగ్నెన్సీలు అధికమవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ జాబితాలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని తెలిపారు. బుధవారం విజయవాడలో రాయపాటి శైలజ విలేకర్లతో మాట్లాడుతూ.. విశాఖపట్నం మినహా అన్ని జిల్లాల్లో టీనేజ్ ప్రెగ్నెన్సీలు అధికంగా ఉన్నాయన్నారు. ఈ అంశంపై అన్ని విభాగాలతో కలిసి రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. ఒక్కొక్క జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఇవి పల్నాడు, కర్నూలు జిల్లాల్లో జరుగుతున్నాయని వివరించారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్యం మీద పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విలేజ్ డెవలప్‌మెంట్ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ల్లిదండ్రులు చదువుకోక పోవడం వల్ల కూడా టీనేజ్ ప్రెగ్నెన్సీ పెరిగే అవకాశం ఉందని మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో దీనిపై తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియా వల్ల కూడా టీనేజర్లు ఆకర్షణకు గురవుతున్నారని తెలిపారు. వాటి వల్ల సైతం ఈ టీనేజ్ ప్రెగ్నెన్సీలు పెరుగుతున్నాయని రాయపాటి శైలజ ఆందోళన వ్యక్తం చేశారు.

# కూటమి వచ్చాకనే పెట్టుబడుల రాక

### నాలుగు దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
### ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన
### విద్యాశాఖలో ఐటీతో పాటు ఏఐ వినయోగం
### మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ స్కీమ్
### పేదల వైద్యం కోసం ఒక్కొక్కరికి 20లక్షల వరకు ఖర్చు
### పిపిపి మోడల్‌లో కాలేజీల నిర్మాణం
### ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు
### చిన్న పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం
### అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడిన చంద్రబాబు



**అమరావతి, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పన ఊపందుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఆయా అంశాలపై బుధవారం నాడు అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు సుదీర్ఘంగా వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగిస్తూ.. 'విద్యాశాఖలో ఐటీని వినియోగించుకున్న అనంతరం ఏఐను సైతం వినియోగించుకుంటున్నారు. మధ్య తరగతి, పేదవారికి యూనివర్సల్ హెల్త్ కవరేజి తేవడంతోపాటు ప్రతి ఒక్కరికీ రూ.2.50లక్షల ఇన్సూరెన్స్ ఎన్డీయే ప్రభుత్వం చేసింది. పేద వారికి వైద్యం కోసం ప్రతి ఒక్కరికీ రూ.20లక్షల వరకూ ఖర్చు చేయడానికి సిద్ధం. పీపీపీ కింద కాలేజీల నిర్మాణం చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రులు ఏర్పాటు చేస్తాం అని అన్నారు. పీపీపీ అంటే ప్రైవేట్ కాదు.. పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్ మాత్రమే. మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఉండాలి. అందుకే దానిని మనం ప్రోత్సహిస్తున్నాం గత పాలనలో చాలా పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోయాయి. బ్రాండ్ పోతే చాలా కష్టం. ఆర్బీఐ ఇటీవల ఒక పబ్లికేషన్ ఇచ్చారు. అయితే దీని ప్రకారం మన రాష్ట్రంలో చిన్న పరిశ్రమలు తగ్గిపోయాయి. గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించింది తప్ప ఒక్క డీఎస్సీ, ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదు. 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చాం.. దాన్ని నిలబెట్టుకుంటాం. మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని ఉద్యోగాలు కల్పించే కమిటీ చాలా బాగా పనిచేస్తోంది. టూరిజానికి పరిశ్రమల స్థాయి కల్పించాం. నియోజకవర్గానికి ఒక పారిశ్రామిక పార్క్ పెడుతున్నాం. ఎంఎస్ఎంఈలలో సుమారు 2.40లక్షల వరకూ ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,500కు పైగా ఇచ్చాం. రాష్ట్రంలో ఇప్పటివరకూ 6,28,327మందికి ఉద్యోగాలు ఇచ్చాం అన్నారు. 20నెలల్లో టీడీపీ, జనసేన, బీజేపీలు ఒకే మాటగా నిలబడ్డాయి. ఒక్క రూపాయికి విశాఖలో భూమి కేటాయించాలన్నప్పుడు నేను ఆలోచించా. అయితే మొదట టీసీఎస్‌కు ఇచ్చాం. ఈ నిర్ణయంతో అనేక మార్పులు వచ్చాయి. గత 20 నెలల్లో అనేక కంపెనీలు విశాఖకు క్యూ కట్టాయి. ఆర్సెలర్ మిట్టల్ 69 వేల కోట్ల ఫేజ్ వన్‌ను ప్రారంభిస్తారు. అందుకు మార్చి 26న భూమి పూజ చేస్తాం. ఏప్రిల్ నెలలో విశాఖలో గూగుల్‌కు భూమి పూజ చేస్తాం. ఇకపై ఎవ్వరూ ప్రభుత్వం వద్దకు వచ్చే అవసరం లేకుండా వారికి ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. అతిథి దేవోభవ మన విధానం.... టూరిజం మా ప్రయారిటీ' అని చెప్పారు. విశాఖ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌తో దూకుడు.. 15 రంగాల్లో 613 ఒప్పందాలు తద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 16.13 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటి వరకు 20 నెలల్లో 15 సార్లు ఎసఐపీబీ సమావేశం జరిగిది. అందులో మొత్తం 237 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. రూ.9,03,562 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఇప్పటికే 72 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. ఎసఐపీబీ ఆమోదంతో 8,54,817 ఉద్యోగాలు వస్తున్నాయి. 77,469 మంది నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్‌తోపాటు వర్క్ ఫ్రమ్ హోం ఫెసిలిటీ కల్పిస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్, కాకినాడలో గ్రీన్ హైడ్రోజన్. అలాగే రాష్ట్రానికి ఎల్జీ, ఐబీఎం, కాగ్నిజెంట్, సిఫీ, బీపీసీఎల్, టాటా పవర్, రెన్యూ పవర్, తాజ్, ఐటీసీ, రిలయన్స్, రేమాండ్ వంటి బడా సంస్థలు వస్తున్నాయి. 20 నెలల్లో 6.28 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మొత్తం 6,28,347 ఉద్యోగాలు సాకారమయ్యాయి. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 ద్వారా డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి చేశాం అని చంద్రబాబు వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి 3 ఎకనామిక్ రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తున్నాం. 2047 నాటికి విశాఖ రీజియన్‌లో 800 బిలియన్ డాలర్ల జీడీపీ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌కు రూపకల్పన చేశాం. ఐటీ, జీసీసీ, డేటా సెంటర్ హబ్‌గా విశాఖపట్నం. క్వాంటం సిటీగా అమరావతి. రాయలసీమలో స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్టికల్చర్ ప్రాధాన్యం. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్ ? అనకాపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్. నెల్లూరులో రూ.95 వేల కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ..టెంట్ సిటీలు, థీమ్ పార్కులు మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు వచ్చాయి.

# స్వయం సహాక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్

### అంతర్జాతీయ మహిళ దినోత్సవం కానుక
### 6 లక్షల మందికి ఈ నెల 8 నుంచి స్క్రీనింగ్ ప్రారంభం
### టీ డయాగ్నస్టిక్స్ ద్వారా ఒక్కొక్కరికీ 30 రకాల పరీక్షలు
### నాలుగు దశల్లో ఆరోగ్యశాఖ కార్యక్రమాలు
### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష




**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహక సంఘాల మహిళల హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రారంభించాలని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు సూచించారు. ప్రజాపాలన`ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్యశాఖ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై సెక్రటేరియట్‌లో మంత్రి దామోదర్ రాజనర్సింహ బుధవారం సమీక్ష చేశారు. ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం, డీఎంఈ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ అజయ్‌కుమార్, డీహెచ్ రవిందర్ నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకూ 99 రోజులపాటు చేపట్టనున్న కార్యక్రమాలపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి దిశానిర్దేశర చేశారు. హాస్పిటళ్లలో రోజువారీ వైద్య సేవలకు ఆటంకం కలగకుండా 99 డేస్ యాక్షన్ ప్లాన్ ఉండాలని సూచించారు. అధికారులు రూపొందించిన ప్రణాళికను స్వల్ప మార్పులతో మంత్రి ఆమోదించారు. మొత్తం 4 దశల్లో కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. తొలి దశలో మార్చి 6 నుంచి 31వ తేదీ వరకు 26 రోజుల పాటు మాతా శిశు సంరక్షణ, కౌమార దశ బాలికలు, వృద్ధుల ఆరోగ్య సేవలపై దృష్టి కేంద్రీకరించనున్నారు. హాస్పిటళ్లలో పారిశుద్ధ్య నిర్వహణ, పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, ఆస్తుల వెరిఫికేషన్ వంటి పరిపాలనా పరమైన అంశాలను చక్కదిద్దడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ, పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళల హెల్త్ ప్రొఫైల్ తయారీ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ సహకారంతో ఒక్కో మహిళకు మొత్తం 30 రకాల పరీక్షలు చేయనున్నారు. మార్చి 8 నుంచి మూడు దశల్లో సుమారు 46 లక్షల మంది మహిళలకు పరీక్షలు చేయనున్నారు. తొలి దశలో ప్రతి జిల్లా నుంచి 5 మండలాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, రెండో దశలో మరో 10 మండలాల్లో, చివరి దశలో మిగిలిన అన్ని మండలాల్లో స్క్రీనింగ్ చేపట్టనున్నారు.

## కేంద్ర జాబితాలో లేని 40 బీసీ కులాలు

### జనగణనలో వారిని కూడా చేర్చేలా చూడాలి
### సీఎస్‌ను కోరిన తెలంగాణ బీసీ కమిషన్

**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి జూన్ 9 వరకు గృహాల నమోదు జరగనుంది. ఆ తర్వాత జనాభా గణన 2027 ఫిబ్రవరి 9 నుండి ఫిబ్రవరి 28, వరకు జరగనుంది. జనగణనలో కేంద్ర ప్రభుత్వ ఓబీసీ లిస్టులో ఉన్న తెలంగాణలోని 90 కులాల ప్రజలను మాత్రమే ఓబీసీలుగా గణనలోకి తీసుకోవడం జరుగుతోంది. తద్వారా తెలంగాణలో ఉన్న బీసీ కులాల సంఖ్యను తక్కువగా చూపెట్టే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో 130 కులాలను వెనుకబడిన తరగతుల కులాలుగా గుర్తించడం జరిగింది. కాని కేంద్ర ప్రభుత్వం ఓబీసీ లిస్ట్‌లో కేవలం 90 కులాలను మాత్రమే చేర్చి 40 కులాలను చేర్చడం జరగలేదు. తద్వారా తెలంగాణలో బీసీల సంఖ్య తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉంది. బీసీ లిస్ట్‌లో లేని 40 కులాలను కూడా ఓబీసీ లిస్ట్‌లో చేర్చాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కమిషన్ తరపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాని ఇప్పటివరకు దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కేంద్ర ప్రభుత్వం ఈ 40 కులాలను ఓబీసీ లిస్ట్‌లో చేర్చిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో జనగణనను ప్రారంభించాలి. విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దష్టికి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ లిస్ట్‌లో చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకి ఒక లేఖ ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని బిసి కమిషన్ తెలిపింది.

## జర్నలిస్టుల చలో విజయవాడ

### సమస్యలపై భారీగా ర్యాలీ

**విజయవాడ, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**




ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎపిబిజెఎ) సంయుక్త ఆధ్వర్యాన 'జర్నలిస్టుల చలో విజయవాడ' కార్యక్రమంలో భాగంగా బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులంతా ర్యాలీగా ప్రారంభమై విజయవాడలోని రాఘవయ్య పార్కు నుండి బందరులాకులు, పాతబస్టాండ్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు సాగారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, ఆరోగ్య బీమా పథకానికి తోడుగా ప్రతి ఆరు నెలల కొకసారి జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, ఇతర సదుపాయాలపై అధ్యయనానికి మీడియా కమిషన్, వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు హైపవర్ కమిటీలను, మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెన్షన్ సౌకర్యం కల్పించాలని, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని, రైల్వే ప్రయాణంలో రాయితీని కొనసాగించాలని కోరారు. ర్యాలీ అనంతరం కళాక్షేత్రంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సభలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

EDITORIAL

ఎడిటోరియల్

QUICK TODAY

quicktodaynews.com

గురువారం 5 మార్చి 2026



## సంపాదకీయం

### వరుస యుద్ధాలతో ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం!

వరుస యుద్ధాలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్తను అతలాకుతలం చేస్తున్నాయి. భారత్ లాంటి పేదదేశం మరింత కుంగిపోయేలా చేస్తోంది. కరోనాతో మొదలైన దాడి ఇప్పుడు గల్ఫ్ యుద్ధంతో తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్పై ఇజ్రాయిల్, అమెరికాల దాడితో చమురుత సంక్షోభంతో దారుణ పరిస్థితి మొదలు కానుంది. ఇది తరవాత క్రమంగా నిత్యాసవరాలు, కూరగాయలు, మందులపై పడనుంది. అన్నింటికీ మూలం చమురు కనుక ఈ యుద్ధంతో చమురు సంక్షోభం తప్పేలా లేదు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. ఈ యుద్ధంతో చమురు ధరలు కొండెక్కి.. వాణిజ్య లోటు, ద్రవ్యోల్బణం భారీగా పెరిగే ప్రమాదం ఉందన్న ఆందోళన కలుగుతోంది. భారత ఆర్థిక వ్యవస్థపై ఈ యుద్ధ ప్రభావం తోణమే ప్రారంభమవుతుందని పలువురు నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఈ సెగ సామాన్యులకు కూడా త్వరగానే తగలబోతోంది. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ఎగుమతులు, దిగుమతులు నిలిచి పోయాయి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా సరుకు రవాణా ఆగిపోవడం ఖాయం అయ్యింది. ఏతావాతా అది మన జేబులు చిల్లుపెట్టడం, ధరలపై ప్రభావం చూపడం తద్వారా మన వంటింటికి కూడా తీవ్ర ఇబ్బందులను కలిగిస్తుందనడంలో సందేహం లేదు. మనకు అవసరమైన సోయా, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెలు, పప్పు దినుసులను ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకుంటున్నాం. అర్జెంటీనా, బ్రెజిల్, అమెరికా నుంచి సోయా ఆయిల్, ఉక్రెయిన్, రష్యాల నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతవుతున్నాయి .వంట నూనెలను తీసుకొచ్చే నౌకలు సూయజ్ కెనాల్, హోర్ముజ్ జలసంధి మీదగా రావాలి. ఇరాన్ ఇప్పటికే హోర్ముజ్ జలసంధిని మూసి వేసింది. దీంతో వీటిని తీసుకొచ్చే నౌకలు మరింత దూరం ప్రయాణించి మన రేవులకు చేరాలి. దీంతో రవాణా ఖర్చులు భారీగా పెరిగి ధరల పెరుగుదల మీద తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే ముడిచమురు దిగుమతుల ప్రభావం వల్ల వంట గ్యాస్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. మనదేశం ప్రతి ఏటా 5-6 మిలియన్ టన్నుల మేర కందిపప్పు, పెసరపప్పు వంటి పప్పు ధాన్యాలను మయన్మార్, కెనడా, ఆఫ్రికా నుంచి దిగుమతి చేసుకుంటోంది. నిజానికి మనదేశంలో పప్పు దినుసులు విపరీతంగా పండుతున్నా ఎందుకనో దిగుమతులు చేస్తున్నాం. వీటిని దేశీయంగా పండిస్తున్నా ధరలు రావడం లేదు. రైతులను ప్రోత్సహించడం లేదు. కందులు, సోయా అమ్ముకోలేక ఏటా రైతులు నానా యాతన పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఈ సందర్భంగా అయినా దేశీయ పంటలను ప్రోత్సహిస్తే మంచిది. పప్పులు, నూనె ధాన్యాలకు మన నేలలు అనుకూలం. ఇకపోతే ఇరాన్ ఆంక్షలతో హోర్ముజ్ జలసంధి స్థంభించిన కారణంగా వీటిని తీసుకొచ్చే నౌకలు కూడా మరో మార్గంలో ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఫలితంగా రవాణా ఖర్చులు, బీమా ఖర్చులు భారీగా పెరిగి వాటి ప్రభావం రిటైల్ కొనుగోలుదారులపై పడుతుంది. అలాగే మనం వాడే జీడిపప్పు, పిస్తా, ఎండు ద్రాక్ష, ఆప్రికాట్ వంటి డ్రైఫ్రూట్స్, నట్స్ ధరలు కూడా భారీగా పెరిగే ప్రమాదముంది. వీటిని ఎక్కువగా ఇరాన్, అఫ్గానిస్థాన్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. ఇరాన్ యుద్ధంలో తలమునకలై ఉంది. మరోవైపు అఫ్గనిస్థాన్ కూడా పాకిస్థాన్తో తలపడుతోంది. ఈ నేపథ్యంలో వీటి దిగుమతులు కూడా ప్రభావితమవుతాయి. హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు తొలగితే కొంత ఊపిరిపీల్చుకోగలుగుతారు. నిజానికి దేశంలో పంటలు పండుతున్నా దిగుమతులు విపరీతంగా చేసుకుం టున్నాం. దిగుమతులపై ఆంక్షలు విధిస్తే దేశీయంగా మన ఉప్పులు, పప్పులు కొనుగోలు చేసుకోవచ్చు. రైతులను ఈ దిశగా ప్రోత్సహించే చర్యలు కరువయ్యాయి. దిగుమతుల దాడుల కారణంగానే ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలతో పాటు భారత్నూ పేదరికం పట్టి పీడిస్తోంది. 147కోట్ల దేశ జనాభాలో నేటికీ 28 శాతం మంది పేదరికంలోనే మగ్గుతున్నారని ఇటీవలి అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్ పేద దేశం కాదని, భారతీయులే పేదవారనే అభిప్రాయం ఉంది. పాలకుల దృష్టి లోప కారణంగా మనదేశంలో పేదలు ఎదగడం లేదు. నిత్యావసరాలు వారికి అందడం లేదు. ఔషధాల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్య, వైద్యం అందకుండా పోతోంది. వీటి గురించి పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇప్పుడు యుద్ధం పుణ్యమా అని అన్న రకాల వస్తువుల ధరలు పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. డబ్బున్న పాలకులు ఉండడం వల్ల వారికి పేదరికం అర్థం కావడం లేదు. పేదరికం సామాజిక రుగ్మతగా గుర్తించడం లేదు. ఆకలి, జీవన ఒత్తిళ్లు ఒక కుటుంబాన్ని ఎలా నిస్తేజంగా మార్చుతాయో, నిశ్శబ్దంగా వారి ప్రాణాలనే ఎలా మింగేస్తున్నాయో ఆయా సందర్భాల్లో జరుగుతున్న అనేకానేక ఆత్మహత్యలు ధృవీకరిస్తున్నాయి. బ్రిటిష్ పాలన నాటికంటే ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా సంపద కేవలం 10శాతం మంది కుబేరుల దగ్గర పోగయ్యింది. మోడీ పాలనలో రూపాయి విలువ చరిత్రలో కనివిని ఎరుగనంత పతనావస్థకు దిగజారింది. పేదలు మరింత పేదలుగా కావడానికి, మధ్య తరగతి వర్గం పేదరికంలోకి జారిపోవడానికి ప్రధానకారణం వ్యవసాయ క్షీణత, నిరుద్యోగం, విద్య, వైద్యం అత్యంత ఖరీదైనవిగా మారడం అని నిపుణులు చెబుతున్నారు. ఈ దశలో మనం సంస్కరణలకు దిగాలి. ఆహారా ధాన్యాల దిగుమతులను తగ్గించుకోవాలి. దేశీయంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. దేశీయ వస్తువులను వాడాలనడం కాదు..దేశీయ ఆహారాలనే వాడలనే నినాదం రావాలి. ఈ యుద్ధంతో అయినా పాలకుల ఆలోచనా తీరు మారాలి. లేకుంటే సంక్షోభంలో కూరుకుపోవడం ఖాయం. అభివృద్ధి చెందుతున్న భారత్ వంటి దేశాల్లో ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, సామాజిక సమస్యలు పేదరికానికి కారణమౌతున్నాయి. ఇవి ఒకదానితో ఒకటి ముడిపడి వుంటాయి. గత కొన్ని దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా వాటి ఫలాలు, ఫలితాలు పేదలకు చేరడంలేదు. కారణం అవి సరిగా లేకపోవడం లేదా, అమలులో లోపాలు ఉండడమే కారణంగా చూడాలి. ప్రపంచ యుద్ధాలతో మనం మారాలి. స్వయం సమృద్ధి దిశగా నడవాలి. సంక్షోభాలను ఎదుర్కొనేలా నిలబడగాలి. అప్పుడే దేశం ఆర్థికంగా నిలబడుతుంది.

# ఇరాన్ నేతగా ఖమేనీ కుమారుడు ముజ్తబా?

### అధికార మార్పిడి జరిగిందని ప్రచారం

### అధికారికంగా వెల్లడించడమే తరువాయి



**టెహ్రాన్, మార్చి4:** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ మరణించడంతో ఇరాన్ తదుపరి నాయకత్వంపై సందిగ్ధం నెలకొంది. ఎవరు పగ్గాలు అందుకుంటారన్న చర్చలో ఖమేనీ కుమారుడే ముందువరసలో ఉన్నట్లు సమాచరం. ఇప్పుడా పాలనా పగ్గాలను ఖమేనీ కుమారుడు ముజ్తబా హాళస్సేనీ ఖమేనీకి అప్పగించినట్లు వార్తలు వెలువడుతున్నాయి. గతంలో ప్రభుత్వ పదవిని నిర్వహించిన అనుభవమేదీ లేని ముజ్తబా.. త్వరలోనే సుప్రీంలీడర్గా బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. ఆయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడే ముజ్తబా. 1969లో ఇరాన్లోని మషాద్లో జన్మించారు. ముజ్తబా పదేళ్ల వయసులోనే ఇరాన్ రాజు మహమ్మద్ రెజా పహ్లావీకి వ్యతిరేకంగా 1979లో ఇస్లామిక్ విప్లవం జరిగింది. ఆ సమయంలో ఖమేనీ కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఆ తర్వాత వీరి కుటుంబం టెహ్రాన్లో స్థిరపడింది. కోమ్లోని సెమినరీస్లో మత విద్యను అభ్యసించిన ముజ్తబా క్లెరికల్ ర్యాంక్కు చేరుకున్నారు. కానీ, అత్యున్నత ర్యాంక్ అయిన ఆయతుల్లాను అందుకోలేకపోయారు. అయినా సుప్రీంలీడర్ కార్యాలయంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తిగా మారారు.1980ల్లో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో ముజ్తబా పాల్గొన్నాడు. ఆ అనుభవమే ఇరాన్ సైన్యానికి ఆయనను దగ్గర చేసింది. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్జీసీ)తో ఆయనకు బలమైన సంబంధాలు ఉన్నాయి. ముజ్తబాకు సుప్రీం పదవి దక్కడానికి ఇదీ ఓ కారణమై ఉండొచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతుంటారు. సాధారణంగా సుప్రీంలీడర్ నియామకాన్ని చేపట్టేందుకు 88 మంది షియా మత పెద్దలతో కూడిన కమిటీ (అసెంబ్లీ ఆఫ్ ఎక్స్పర్ట్స్) ఉంటుంది. ఇందులో సభ్యులను ప్రత్యక్ష ప్రజా ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. వారసత్వ రాజకీయాలను ప్రోత్సహించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఈ కమిటీ భావిస్తుంది. ఈ క్రమంలోనే ప్రస్తుతం ముజ్తబా నియామకానికి ఈ కమిటీలోని కొందరు సుముఖంగా లేరని, కానీ ఐఆర్జీసీ ఒత్తిడితోనే ఆయనకు పగ్గాలు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ముజ్తబా ఇప్పటివరకు ఇరాన్లో అధికారిక పదవులేవీ చేపట్టలేదు. బహిరంగ ప్రసంగాల్లోనూ అరుదుగా కన్పించేవారు. అయినా రాజకీయ నియామకాలు, పాలనాపరమైన నిర్ణయాల్లో తెర వెనుక కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ముజ్తబా ఖమేనీపై 2019లో అమెరికా ఆంక్షలు విధించింది. అయినా ఆయన ప్రపంచవ్యాప్తంగా సంపన్న సామ్రాజ్యాన్ని ఏర్పాటుచేయడమే గాక.. పశ్చిమ మార్కెట్లలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టినట్లు గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. ముజ్తబా నికర సంపద ఎంతనే దానిపై స్పష్టత లేదు. కానీ, ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఆయనకు పెట్టుబడులు ఉన్నాయట. స్విస్ బ్యాంకు ఖాతాల్లో పెద్దఎత్తున డిపాజిట్లతో పాటు.. బ్రిటన్లో 138 మిలియన్ డాలర్ల విలువైన లగ్జరీ ప్రాపర్టీ ఆయన పేరు మీద ఉన్నట్లు సమాచారం. ఇరాన్ సంప్రదాయ వాద రాజకీయ నాయకుడు ఘోలమ్ అలీ కుమార్తె జహ్రాను ముజ్తబా 2004లో వివాహం చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. వీరి కుటుంబం గురించి బయటి ప్రపంచానికి పెద్దగా తెలియదు. అయితే, ఇటీవల ఇజ్రాయెల్-అమెరికా జరిపిన సంయుక్త దాడుల్లో ముజ్తబా భార్య మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై అధికారిక సమాచారం లేదు. ఈ దాడుల్లో ఆయతుల్లా అలీ ఖమేనీతో పాటు ఆయన భార్య, కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మరణించినట్లు సమాచారం.


# మోదీ పర్యటనలకు దాడులకు లింకేంటి?

### యుద్ధం అన్నది మా ప్రణాళికలో భాగం

### విమర్శలకు దీటుగా స్పందించిన ఇజ్రాయిల్



**న్యూఢిల్లీ, మార్చి4:** ఇరాన్ – ఇజ్రాయెల్ దేశాల మధ్య గత ఐదు రోజుల నుంచి యుద్ధం నడుస్తోంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్, అమెరికా దళాలు సంయుక్తంగా ఇరాన్పై బాంబు దాడులు చేశాయి. ఇరాన్ నాయకులే లక్ష్యంగా టెహ్రాన్లోని 30 చోట్ల బాంబు దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ, ఆయన భార్య, కూతురు, అల్లుడు, మనవడు ప్రాణాలు కోల్పోయారు. శనివారం జరిగిన దాడుల్లో ఖమేనీ చనిపోగా.. మరుసటి రోజు ఈ విషయాన్ని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్, అమెరికాలపై ప్రతి దాడులకు దిగింది. ఖమేనీ మృతి చెందినా ప్రధాని మోడీ స్పందించడం లేదని, ఖండించడం లేదని విపక్ష పార్టీలు నిలదీస్తున్నాయి. మోడీ తీరువల్ల భారత్ పరువు పోయిందని గగ్గోలు పెడుతున్నాయి. ఇరాన్పై ఇజ్రాయెల్ దాడి చేయడానికి రెండు రోజుల ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్లో పర్యటించారు. ఫిబ్రవరి 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు మోదీ పర్యటన సాగింది. మోదీ పర్యటన ముగిసిన సరిగ్గా రెండు రోజులకు.. ఫిబ్రవరి 28వ తేదీన ఇజ్రాయెల్.. ఇరాన్పై దాడి చేసింది. ఈ విషయం ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్లో ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న చర్చ, సోషల్ మీడియా ప్రచారాలపై స్పందించారు. రూవెన్ అజర్ మాట్లాడుతూ.. 'అదొక ఆపరేషనల్ అవకాశం మాత్రమే. ప్రధాని మోదీ వెళ్లిపోయిన తర్వాత ఆ అవకాశం వచ్చింది. మోదీ పర్యటన సందర్భంగా ఆయనతో దేశాభివృద్ధి గురించి మాత్రమే మాట్లాడాము. ఈ విషయం గురించి ఆయనతో చర్చించలేదు. దాడులు చేస్తామని ఆ సమయానికి మాకు కూడా తెలీదు. మోదీ వెళ్లిపోయిన తర్వాత ఇరాన్పై దాడి చేయాలా? వద్దా? అన్నదానిపై నిర్ణయం తీసుకోవడానికి రెండు రోజుల సమయం పట్టింది. ఇరాన్పై దాడులకు ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆ తర్వాతే దాడులు జరిపాము. దాడులకు చాలా కాలం ముందునుంచే మేము అమెరికాతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నాము. సరైన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నామని చెప్పుకొచ్చారు. మోదీ పర్యటనలో యుద్ధం గురించి ఎందుకు మాట్లాడుతామని అన్నారు.



## శ్రీలంక తీరంలో ఇరాన్ నౌకపై దాడి

### 101 మంది గల్లంతయినట్లు సమాచారం

**కొలంబో, మార్చి4:** ఇజ్రాయెల్-అమెరికా కూటమి, ఇరాన్ మధ్య యుద్ధంతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ శ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్కు చెందిన నౌకపై జలాంతర్గామి దాడి జరిగింది. ఈ దాడిలో 101 మంది గల్లంతయ్యారు. మరో 78 మంది గాయపడినట్టు శ్రీలంక నేవీ, రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు బుధవారంనాడు తెలిపాయి. వీరిలో 32 మంది పరిస్థితి తీవ్రంగా ఉందని పేర్కొన్నాయి. కాగా, 180 మందితో ఉన్న ఐఆరఐఎస్ దేనా నౌక మునిగిపోతున్నట్టు తమకు సమాచారం రావడంతో వెంటనే సహాయక సిబ్బందిని రంగంలోకి దించినట్టు విదేశాంగ మంత్రి విజిత హెరాథ్ తెలిపారు. నౌక వేగంగా మునిగిపోతున్న సమయంలో 32 మందిని సిబ్బంది రక్షించారు. గాలె నగర సమీపంలో దక్షిణ తీరానికి కొద్ది దూరంలో ఈ దాడి జరిగింది. క్షతగాత్రులను గాలేలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు. సబ్మెరైన్తో దాడి జరిపిందెవరనేది వెంటనే వెల్లడి కాలేదు. ఐఆరఐఎస్ దేనా నౌక విశాఖపట్నంలో జరిగిన నావికా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.

## ఇది మనిషి సృష్టించిన పెను విషాదం

### ఇరాన్లో పాఠశాల బాలికల మృతిపై కేటీఆర్



**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):** ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడులతో మధ్యప్రాచ్యం అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్, అమెరికా బలగాలు వైమానికి దాడులతో ఇరాన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇరాన్ కూడా ఇజ్రాయెల్పైన, తన పరిసర దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైన ప్రతిదాడులు చేస్తోంది. ఫలితంగా పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ మారణహోమంపై బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కామెంట్ చేశారు. ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఓ బాలికల పాఠశాల నేలమట్టమవగా.. ఆ శిథిలాల కింద చిక్కుకుని 165 మంది బాలికలు ప్రాణాలు కోల్పోయారు. ఇవాళ వారి అంత్యక్రియలు విషాదకరంగా జరిగాయి.ఈ నేపథ్యంలో.. 'పాఠశాలపై ఇజ్రాయెల్, అమెరికా బలగాలు జరిపిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన 165 మంది బాలికల అంత్యక్రియలకు సంబంధించిన భయంకరమైన, మనసును కలచివేసే దృశ్యాలు..' అని పేర్కొంటూ కేటీఆర్ ఆ మరణించిన బాలికల సామూహిక సమాధుల దృశ్యాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. యుద్ధం ఆవశ్యకత గురించి చెబుతున్న ఉద్దేశాలు ఏవైనా ఇది మనిషి సృష్టించిన విషాదమేనని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ యుద్ధం రాబోయే తరాలకు బాధను, విషాదాన్ని మాత్రమే మిగిల్చుతుందని తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 05 మార్చి 2026
quicktodaynews.com



# గ్రహణానంతరం శుద్ధి పూజలు





**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డలోని శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో మంగళవారం సంపూర్ణ చంద్రగ్రహణం అనంతరం బుధవారం ప్రత్యేక శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.గ్రహణం సందర్భంగా మంగళవారం రోజున మధ్యాహ్నం మధ్యాహ్నం ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేసి,నేడు బుధవారం ఉదయం శాస్త్రోక్తంగా ప్రోక్షణ, పుణ్యాహవాచనం, మహాభిషేకం నిర్వహించిన ఆలయ అయ్యగారు.అయ్యగారు సాంబమూర్తి శర్మ మొదటగా వినాయకుడి పూజ నిర్వహించి,అనంతరం శివపార్వతులను పువ్వులతో ప్రత్యేకంగా అలంకరించి,స్వామివారికి నైవేద్యంగా చూపించిన తీర్థ ప్రసాదములు, పూలు, పండ్లు భక్తులకు ప్రసాదంగా ఇచ్చి ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది.ఇట్టి పూజ కార్యక్రమంలో పలువురు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.నమః పార్వతీపతయే హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది.ఇట్టి పూజా కార్యక్రమంలోరాణి, విజయ, ప్రమీల, రాజు, సాంబన్న, చుంచు శ్రీకాంత్, నిఖిల్, చారి, మహేష్ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా
# శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




**నార్కట్ పల్లి, మార్చి 4 (క్విక్ టుడే న్యూస్ ):**
నార్కట్ పల్లి మండలం అక్కెనపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు,ప్రధాన అర్చకులు కారంపూడి చెన్న కృష్ణమాచార్యులు, కారంపూడి నరసింహాచార్యులు, ఆధ్వర్యంలో కల్యాణ తంతును వైభవముగా నిర్వహించారు. ఈ కళ్యాణ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలు నుంచి వేల మంది భక్తులు పెద్ద సంఖ్యలో భక్తుల హాజరయ్యారు. దేవాలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.

## వైభవంగా అయ్యప్ప
# ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుకలు...

**అయ్యప్ప జయంతి సందర్భంగా**

**మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అయ్యప్పలు.**





**పినపాక ఆర్ సీ మార్చి 4, (క్విక్ టు డే న్యూస్).**
మణుగూరు మండలంలోని అయ్యప్పస్వామి పీఠాలగురు స్వాములు,కమలాపురం అయ్యప్ప భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం జన్మదినం సందర్భంగా కమలాపురం గ్రామంలోని రామాలయంలో బుధవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.తొలుత శ్రీ అయ్యప్ప స్వామికి విశేషమైన ఉత్తరా నక్షత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు.మణుగూరు మండలంలోని అయ్యప్ప స్వామి పీఠాల గురుస్వాము లు సంకల్పబలం సహకారంతో ప్రతి నెలలో వచ్చే అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజున వివిధ పీఠములలో మహా అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ సంద ర్భంగా తెలిపారు.అయ్యప్ప స్వామి మాలలు ధరించిన ప్పుడే అయ్యప్ప మహిమలు గుర్తు చేసుకుంటు న్నామని గురుస్వాములు తెలిపారు. మహా అన్నదాన కార్యక్రమంలో స్థానిక ప్రజలు,అయ్యప్ప మాల దీక్ష అపరులు అత్యధికంగా పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎండి అఫ్రోజ్ పుట్టినరోజు సందర్భంగా
# జిల్లా ఆసుపత్రి వద్ద అన్న ప్రసాద వితరణ

**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**
ఎండి అఫ్రోజ్ పుట్టినరోజు సందర్భంగా మానవతా దృక్పథంతో జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద పేద ప్రజలకి అన్న ప్రసాద వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు
ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు అన్న ప్రసాద వితరణ నిరుపేదలకు అందించినందుకు వారి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకి స్నేహితులకి మరియు అమ్మ పౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు నిరంతరం పాల్గొంటూ ఇతరులకి ఆదర్శంగా నిలుస్తున్న అఫ్రోజ్ కి మరొకసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అమ్మ ఫౌండేషన్ టీం తరపున తెలియజేయడం జరిగింది. ఎంతోమంది ఆకలి తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి ఒక పూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి ఒక్కరు ప్రజలు యువత భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణె లక్ష్యంగా సాటి మానవునికి మతిస్థిమితం లేని వారికి అనాధలకు నిరుపేద కుటుంబాలకు అక్కున చేర్చుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, మద్దెల కార్తీక్ బింగి నరసింహులు, గుగులోత్ ప్రభాకర్ పల్లె హరీష్ ఎండి యాకుబ్ లకన్ సింగ్ చిన్న, కొయ్యడ విశ్వ,, బ్లెస్సి తదితరులు పాల్గొన్నారు





## గ్రామపంచాయతీ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వమే
# నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలి

**గ్రామపంచాయతీ నిధులనుండే జి పి సిబ్బందికి వేతనాలు**

**చెల్లించాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి**

**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్**

**(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు**

**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**
స్టేషన్ ఘనపూర్ : గ్రామపంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా వారి అకౌంట్లో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల వేతనాలు చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శుల జిల్లా సమావేశం జీడి ఆనందం అధ్యక్షతన జరిగిందిఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాపర్తి రాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నష్టం చేసే ఉత్తర్వులను ఈ నెల 2 న పంచాయతీరాజ్ కమిషనర్ గారిచే ఉత్తర్వులు జారీ చేశారు ఈ ఉత్తర్వులలో గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు నేరుగా చెల్లించే బాధ్యత నుండి రాష్ట్ర ప్రభుత్వం తప్పుకుంటుంది అని విమర్శించారు గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధులలో నుండి సిబ్బందికి వేతనాలు చెల్లించాలని ఉత్తర్వుల ద్వారా ఆదేశాలు జారీ చేయడం కార్మికులను మోసం చేయడమే అన్నారు ఈ ఉత్తరంలో ప్రభుత్వం ఆదేశించిన తీరు చూస్తే కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయినట్లు ఉందని ఎద్దేవా చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీకి కేటాయించే నిధులే తక్కువ ఉంటాయని సిబ్బందికి వేతనాలు రెగ్యులర్గా ఇచ్చే పరిస్థితి లేదన్నారు ఏళ్ల తరబడి వేతనాల కోసమే ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు ఉద్యోగ భద్రత ఉండదన్నారు సిబ్బంది పట్ల వేధింపులు పెరుగుతాయన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టో గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికే ఆన్లైన్ లో నమోదు కానీ జి పి సిబ్బందికి 14 నెలల నుండి వేతనాలు ఇవ్వలేదన్నారు మల్టీ పర్పల్ వర్కర్స్ కు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలన్నారు గ్రామపంచాయతీ కార్మికుల నష్టం చేసే ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి చెప్పాలి లేనిపక్షంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులచే చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహిస్తామని గ్రామపంచాయతీ కార్మికుల ఆగ్రహానికి గత ప్రభుత్వం పతనం అయ్యిందని ఈ ప్రభుత్వం మేలుకోకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు ఈ సమావేశం లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచంద్రం సీనియర్ నాయకులు మల్లాచారి జిల్లా మండల నాయకులు కందలోజు రాజు ఉమ్మగొని రాజేష్ పగిడిపల్లి మల్లేష్ బాలనరసయ్య రాజకుమార్ భాష చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు



## అదనపు కలెక్టర్ బేన్ షాలోంకి
# తెలంగాణ రైతు సంఘం వినతి

**రైతుల పెట్టుబడి సహాయం రైతు భరోసా కిసాన్ సమ్మాన్ నిధి**

**రైతుల ఖాతాలో జమ చేయాలి**

**దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు లిఫ్టింగ్ చేసి**

**జిల్లాలోని రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతుల**

**పంటలను కాపాడాలి**

**భూక్యా చందు నాయక్**

**జిల్లా ప్రధాన కార్యదర్శి**

**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**
జనగామ: జిల్లాలోని రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ కి తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ మాట్లాడుతూ..
జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటను సాగు చేశారని అట్టి మొక్కజొన్న పంటల కోతలు ప్రారంభమయ్యాయని కానీ ప్రభుత్వం నేటి వరకు మార్క్ఫెడ్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు నేటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటునే విమర్శించారు నేటికీ రైతులు మొక్కజొన్న ప్రైవేటు వ్యాపారులు 1850 రూపాయల వరకు మాత్రమే ధరతో కొనుగోలు చేయడం వల్ల రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు జనగామ జిల్లా పరిధిలోని మార్కెట్లో పరిధిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా యాసంగి సీజన్ ముగిసి పంట చేతికి వచ్చే సమయం వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీ ఎన్నికల ముందు అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల ముందు రైతుల ఖాతాల్లో కిసాన్ సమ్మాన్ నిధి మరియు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తామని గల్లీబల్లి మాటలు చెప్పి మోసం చేస్తున్నారని కాబట్టి తక్షణమే రైతుల ఖాతాలలో కిసాన్ సమ్మాన్ నిధి మరియు రైతు భరోసా నిధులను జమ చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో యాసంగి ఎద్దడి ప్రారంభమై సాగునీరు అందగా పంటలు ఎండిపోతున్నాయని కాబట్టి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలో లెక్కించేసి జనగామ జిల్లాలోని రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతుల పంటలను మరియు రైతన్న ఆదుకోవాలని కోరారు లేనిడిలా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ మీట్యా నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోతుకనూరి ఉపేందర్ , తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీరా సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థుల భద్రత యాజమాన్యాలదే బాధ్యత



**తొర్రూరు మార్చి 04(క్విక్ టుడే న్యూస్)**

ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థల్లలోని హాస్టల్లలో ఉండి చదువుకునే విద్యార్థులు, ఇంటి నుండి వచ్చిపోయి చదువుకునే విద్యార్థుల యొక్క భద్రత ఆయా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలదేనని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ దొనికెన కుమారస్వామి అన్నారు.ఇటీవల తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్యభట్ట స్కూల్ హాస్టల్లో ఉండి చదువుకుంటున్న 5వ తరగతి విద్యార్థులకు జరిగిన సంఘటనపై విషయ సేకరణ నిమిత్తం బుధవారం పాఠశాలను సందర్శించి తోటి విద్యార్థులు, బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, యాజమాన్యంను సంప్రదించి సంఘటనపై ఆరాతీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు,ఆర్డర్స్,విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యా సంస్థల పని రోజుల్లల్లోని పని వేళల సమయాల్లో డే స్కాలర్స్ మరియు ఆయా విద్యా సంస్థలు నిర్వహించే హాస్టల్ వసతిలో ఉండి విద్యనభ్యసించే విద్యార్థుల యొక్క పూర్తి బాధ్యత, భద్రత ఆయా విద్యా సంస్థల బాధ్యులు, యాజమాన్యాలు చూసుకోవలసి ఉంటుందని సూచించారు.విద్యా సంస్థలు విద్యార్థులకు భయం లేని ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా, స్వేచ్ఛగా, ఆరోగ్యకరమైన పోటీతత్వంతో కూడిన విద్యార్జన పొందుటకు కావలసిన సౌకర్యాలను, పరిస్థితులను కల్పించాలని సూచించారు.

## తెరుచుకున్న చెరువుగట్టు దేవాలయం




**నార్కట్ పల్లి, మార్చి 4 (క్విక్ టుడే న్యూస్):**

చంద్రగ్రహణం వేయడంతో నార్కట్ పల్లి మండలం చెరుగట్టు దేవాలయం బుధవారం ఉదయం పూన ప్రారంభమయ్యాయి. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల 22 నిమిషాలకు ప్రారంభమైన గ్రహణం సాయంత్రం 6:50కి గంటల వరకు కొనసాగింది. దీంతో ఆగమ శాస్త్రం ప్రకారం నిన్న మధ్యాహ్నం నుంచే ఆలయ ద్వారాలు మూసివేసిన అర్చకులు ఈరోజు ఉదయం సంప్రోక్షణ అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు

### విశ్వగురు విశ్వయోగి విశ్వంజి మహారాజ్ జన్మదినం

## సందర్భంగా శ్రీగురుపీఠంలో విశేషపూజలు

### ట్రస్టు చైర్మెన్ శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో యాగాలు



**శివ్వంపేట, మార్చ్ 4 (క్విక్ టు డే న్యూస్):**

దత్తాత్రేయ స్వరూపులు విశ్వగురు విశ్వయోగి విశ్వంజి మహారాజ్ 82వ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని గూడూరు శ్రీగురుపీఠంలోని విశేషపూజలు, హోమాలు నిర్వహిస్తామని శ్రీగురుపీఠం ట్రస్టు చైర్మెన్ జిన్నారం పెద్దగోని రమాదేవి శివకుమార్ గౌడ్ తెలిపారు. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం కలియుగ దత్తావతారుల గురుపరంపర దేవాలయంలో శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో విషేష పూజలు, విశ్వ యోగి విశ్వంజి మహరాజ్ పాదుకాభిషేకం అత్యంత వైభవంగా జరుపబడుతుందని తెలిపారు. గుంటూరులోని విశ్వనగర్ లో విశ్వ గురు పీఠంలో స్వామీజీ జన్మదిన సందర్భంగా శ్రీదత్తాత్రేయ స్వామి, షిరిఢీ సాయి మూలమంత్రముతో యాగాలు, స్వామివారికి అభిషేక అర్చనలు, గణపతి శర్మ ఆధ్వర్యంలో ఆగమశాస్త్ర పండితుల సారథ్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. షిరిడి సాయి మందిరంలో మధ్యాహ్న హారతి, విశ్వ యోగి విశ్వంజీ మహారాజ్, పరమ గురువులందరికీ విశేష హారతి సమర్పిస్తారని, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోని స్వామివారి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని గురుదేవుల ఆశీస్సులు పొందాలని తెలిపారుద

## ఘనంగా హోలీ సంబరాలు

**తొర్రూరు మార్చి 04(క్విక్ టుడే న్యూస్)**




హోలీ పర్వదినాన్ని తొర్రూరు డివిజన్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. వీధులన్నీ హరివిల్లులను తలపించాయి. మనుషులు, వాహనాలు, రహదారులు సైతం రంగులమయ మయ్యాయి.ఉదయం నుంచే ఉత్సాహంగా వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకుని వీధుల్లోకి వచ్చారు. యువకులు బైకులపై హుషారుగా తిరుగుతూ ఒకరికొకరు రంగులు చల్లుకున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రంగులు పూసుకుని ఆనందంగా పండుగను జరుపుకున్నారు.జీవితాల్లో ఆనందాన్ని నింపడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని పలువురు పేర్కొన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రసాయన రంగులతో కాకుండా సేంద్రియ రంగులతో హోలీ జరుపుకోవాలని అవగాహన పెంచారు.యువతీ యువకులు ఆటపాటలతో, స్నేహితులు కుటుంబ సభ్యులతో కలిసి రంగుల హరివిల్లులో ఈ పండుగను మరింత ఉత్సాహంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు పూసుకుని సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు.

# మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా సదస్సు జయప్రదం చేయండి

**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**

ఏఐడిడబ్ల్యూఏ, సిఐటియు, ఏఐఏడబ్ల్యూయు, ఏఐకేఎస్ ఎస్ఎఫ్ఐ, టివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ప్రజాసంఘాల కార్యాలయంలో ఐద్వా అధ్యక్షురాలు ఇర్రి అహల్య పోతనూరు ఉపేందర్ రాపర్తి సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షబానా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యచందు నాయక్, సిఐటియు జిల్లా నాయకులు జోగు ప్రకాష్ మాట్లాడుతూమార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున, అధిక సంఖ్యలో మహిళల పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల హక్కుల సాధనకై, శ్రామిక మహిళల ఉద్యమాలను బలోపేతం చేయాలని వారు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో విద్యకు నామమాత్రపు నిధులు మాత్రమే కేటాయించారని, దేశవ్యాప్తంగా పాఠశాలలు మూతపడుతున్నాయని, అనేకమంది విద్యార్థినులు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 20 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా మహిళలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని, మహిళలపై జరిగిన హత్య కేసులను మూసివేయడం లేదా కొట్టివేయడం మహిళా లోకానికి జరిగిన తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు. సంబంధిత ఘటనలపై ప్రభుత్వం పూర్తి వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లల తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆమె అన్నారు.రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న దాడులకు అశ్లీలత, పోర్న్ వీడియోలు, గంజాయి, మద్యం వంటి కారణాలు ఉన్నాయని, వీటిని నియంత్రించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో జరిగిన దారుణ ఘటనపై స్పందిస్తూ, పసిపాపను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరు ఆశ్చర్యకరమని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.చిన్నారులు, మహిళలపై జరుగుతున్న కేసులను ఫాస్ట్ ట్రాక్



కోర్టుల ద్వారా త్వరితగతిన విచారించి నిందితులకు కఠిన శిక్షలు విధించాలని, బాధితులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఎం మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి సంపూర్ణ మద్దతు తెలిపే ప్రజా సంఘాల కార్యక్రమాలకు అనునిత్యం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మహిళలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని అదే విధంగా జనగామ జిల్లాలో మహిళలపై జరుగుతున్న దౌర్జన్యాలు దాడులలో పూర్తిస్థాయిలో ప్రజాసంఘాలు సహకరిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్ ఐద్వా ఎర్ర అనిత చింతల శ్రీలత కొండ వరలక్ష్మి వాణి రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామావత్ మీటింగ్ నాయక్ మంగ బీరయ్య ఓర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేలను బట్టి ఎరువులు వాడాలి

### పంటల దిగుబడి పెరిగి నేల ఆరోగ్యం మెరుగుపడుతుంది

### వాతావరణ పరిస్థితులకనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకోవాలి

### రైతులకు శాస్త్రవేత్తలు సూచనలు

### నేల పరీక్షలు, స్థానిక వాతావరణం, పంటల వ్యవస్థలు, సేంద్రియ ఎరువుల వినియోగంపై




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 4, (క్విక్ టుడే న్యూస్) :**


ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటిఏయూ), రాజేంద్ర నగర్‌లోని నేల ఆరోగ్య విభాగం, సి-నారే (సీ-ఎన్ఏఆర్ఈ), పీజేటిఏయూ ఆధ్వర్యంలో "నేల పరీక్షలు, స్థానిక వాతావరణ ప్రభావాలు, పంటల వ్యవస్థలు, సేంద్రియ ఎరువుల వినియోగం" పై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని టీజీసీఓఎస్ టీ సౌజన్యం తో బుధవారం సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సీ హెచ్ఆర్డీ లో ప్రారంబించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఎం. బలరాం, పరిశోధన సంచాలకులు, (పీజేటిఏయూ) మాట్లాడుతూ, నేల పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించడం ద్వారా పంటల దిగుబడి పెరగడంతో పాటు నేల ఆరోగ్యం దీర్ఘకాలికంగా మెరుగుపడుతుందని తెలిపారు. సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకుని సుస్థిర వ్యవసాయాన్ని సాధించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ రకమైన శిక్షణ ద్వారా సొంతంగా లాబరేటరీని ఏర్పాటు చేసుకునే నైపుణ్యం పొందవచ్చని తెలిపారు.తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (టీజీసీఓఎస్ టీ) ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఎఫ్ఏసీ) అసిస్టెంట్ మెంబర్ సెక్రటరీ డా. ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పరిజ్ఞానం అందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమన్నారు. పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను రైతులకు చేరవేయడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచవచ్చని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను పరిచయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని డా. ఎం. జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్, సి-హెచ్ఆర్డీ, పీజేటిఏయూ అన్నారు.కార్యక్రమ ప్రారంభంలో డా. ఎ. మాధవి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఉ హెడ్, నేల ఆరోగ్య విభాగం , సి-నారే సభకు స్వాగతం పలికి, శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ శిక్షణలో నేల నమూనాల సేకరణ, నేల పరీక్ష విధానాలు, నేల పరీక్ష ఫలితాల విశ్లేషణ, వాతావరణ ప్రభావాల అవగాహన, పంటల ప్రణాళిక, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్య విభాగం ప్రధాన శాస్త్రవేత్తలు డా. శ్రీదేవి, డా. సుకృత కుమార్ , డా. ఎం. శంకర్, డా . రెడ్డి ప్రియ. పాల్గొన్నారు.

# మాదిగలకు రాజ్యసభ స్థానం కేటాయించకపోతే కాంగ్రెస్ ద్రోహం చేసినట్టే

**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**

**పార్లమెంటులో ప్రాతినిధ్యం లేని కులం మాదిగలే.**

రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వనికి పరాకాష్టగా మారుతుంది. అధిష్టానాన్ని ఒప్పించి మాదిగలకు రాజ్యసభ వచ్చేలా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదే.రాజ్యసభ టికెట్ మాదిగలకే కేటాయించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ధర్నా.. జిల్లా అధ్యక్షురాలికి వినతిపత్రం అందజేత. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ. వివరణ:- తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు స్థానం ఇవ్వకపోతే ద్రోహం చేసినట్లుగానే భావించాల్సి వస్తుందని, రాజ్యసభలో రెడ్డిలకు ప్రాతినిధ్యం ఉన్న తర్వాత కూడా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలని చూడడం రెడ్ల పాలన నియంతృత్వనికి పరాకాష్టగా మారుతుందనీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్



మాదిగ గుర్తుచేశారు.జనగామ జిల్లా కేంద్రంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణలో ప్రకటించబోయే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు నిరసన ధర్నాను నిర్వహించి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి లకావత్ ధన్వంతి కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమానికి ఎమ్మార్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను రాజకీయంగా అవకాశాలు కల్పించకుండా కాంగ్రెస్ విస్మరిస్తుందని, లోకసభ స్థానాల్లో అవకాశం కల్పించలేదు, ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో లోకసభలో మాదిగలకు ప్రాతినిధ్యం ఇవ్వలేదు, 5 ఎమ్మెల్సీ స్థానాల ప్రకటనలో కూడా నష్టమే చేశారు, కాంగ్రెస్ పార్టీ అత్యున్నతమైన కమిటీలో, సిడబ్ల్యుసి లో స్థానమే లేకుండా చేశారని, ఇచ్చే రాజ్యసభ స్థానాల ప్రకటనలోనైనా ఒక స్థానాన్ని మాదిగలకు కేటాయించి, ఇంతకాలం చేసిన అన్యాయాన్ని సరిదిద్దుకోవాలని రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్ లో రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్ లో ఒసిలకు, బీసీలకు, ఎస్టీలకు అలాగే ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉంది కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు.మాదిగ బిడ్డే ముఖ్యమంత్రిగా ఉన్నాడని అనుకోవాలని మాదిగలకు గొప్పలు



చెప్పుకున్న రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం మాదిగ జాతిపై సవతి ప్రేమను చూపుతున్నాడని అన్నారు.గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో మాదిగలకు ఏకకాలంలో రాజ్యసభలోను, లోక్ సభ లోను ప్రాతినిధ్యం ఉందని అన్నారు. లోక్ సభలో మంద జగన్నాథం , సిరిసిల్ల రాజయ్య మరియు రాజ్యసభలో నంది ఎల్లయ్య మాదిగ సామాజిక వర్గం నుండే ఉండేవారని, కానీ రేవంత్ రెడ్డి కాలంలో మాదిగలు లోక్ సభలో, రాజ్యసభలోను ఒక్కరు కూడా లేకుండా పోయారని అన్నారు. మాదిగలకు సరైన ప్రాతినిధ్యం, గుర్తింపు ఇవ్వడంలో రేవంత్ రెడ్డి చాలా వెనుకబడి ఉన్నాడని, రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు న్యాయం జరిగే వరకు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్ రాజకీయంగా మాకు అన్యాయం చేస్తుందని, జెండాలు మోసే కాడ మా జాతి బిడ్డలు కావాలి కానీ అవకాశాలు ఇచ్చే కాడ ద్రోహమే చేస్తున్నారని, రాజకీయంగా ఏ అవకాశాలైన అన్యాయానికి గురై జనాభాపరంగా ఎక్కువగా ఉన్న మాదిగలకు దక్కేలా చూడాలని గుర్తు చేశారు.పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ధర్నాలు నిర్వహించిన అనంతరం జిల్లా అధ్యక్షురాలు ధనవంతి మాట్లాడుతూ తప్పకుండా మీరు కోరుకునే దాంట్లో న్యాయం ఉన్నదని అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి ఎంఎస్పి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, వీహెచ్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ గువ్వల రవి మాదిగ, ఎంఎస్పి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదాం మాదిగ, కంతి రాము మాదిగ జేరిపోతుల రఘు మాదిగ, బొర్రా కళ్యాణ్ మాదిగ, నవదీప్ మాదిగ, తుర్కపల్లి అరుణ్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ, నల్ల ఉపేందర్ మాదిగ, జీడిగళ్ళ విజయ మాదిగ, తాళ్లపల్లి ఎల్ల స్వామి మాదిగ, భూపతి మాదిగ, శివాజీ మాదిగ తదితరులు పాల్గొన్నారు

## ఉల్లెంగుల సందీప్ జన్మదినం సందర్భంగా



**జనగామ, మార్చి 04 (క్విక్ టుడే న్యూస్):**

బిఆర్ఎస్ పార్టీ జనగామ పట్టణ యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్ జన్మదినం సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని హైదరాబాద్ లోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం పని చేసే నీకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తూ రాజకీయంగా ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 21వ వార్డ్ కౌన్సిలర్ మామిడాల రజిత రాజు మరియు 20వ వార్డ్ కౌన్సిలర్ దావెర రమా రాజు మరియు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తోటకూరి మహేందర్, మంగ సాయికృష్ణ, మంద క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్‌లో డ్రగ్స్ కలకలం

### ముగ్గురు టెక్కీలను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

మియాపూర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పక్కా సమాచారంతో దాడులు నిర్వహించగా.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో డ్రగ్ పెడ్లర్ హనుమంతుతో పాటు డ్రగ్స్ వినియోగిస్తున్న మహేష్, ఆదర్శ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి సుమారు 12.6 గ్రాముల ఎమ్‌డీఎమఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్ మార్కెట్ విలువ దాదాపు 1.5 లక్షల రూపాయలుగా అంచనా. దర్యాప్తులో ఈ ముఠా నైజీరియన్‌ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు తరలించి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు విక్రయిస్తున్నట్లు తేలింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఇరాన్ యుద్ధ నౌకను మేమే ముంచేశాం

### అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్




**న్యూఢిల్లీ, మార్చి4:**

శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌక 'ఐఆర్ఐఎస్ దేనా' ను తామే ముంచేశామని అమెరికా ప్రకటించింది. హిందూ మహాసముద్రంలో ఆ నౌకపై జలాంతర్గామి టార్పిడోలతో దాడి చేసినట్లు అమెరికా రక్షణశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ధ్రువీకరించారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత శత్రుదేశంపై ఈ తరహా దాడి ఇదే మొదటిదని తెలిపారు. పెంటగాన్‌లో ఆయన విడియాతో మాట్లాడారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై దాడులను ఇప్పుడిప్పుడే ప్రారంభించామని, త్వరలో మరిన్ని దాడులు జరగబోతున్నాయని చెప్పారు. తమ వద్ద అపరిమిత సంఖ్యలో గ్రావిటీ బాంబులు ఉన్నాయని, వాటిని ఉపయోగిస్తామన్నారు. కొన్ని రోజుల్లోనే ఇరాన్ గగనతలాన్ని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ (ఎసజీని) అణు కార్యక్రమాలను నాశనం చేయడంపైనే తమ దృష్టి ఉందని చెప్పారు. తమ దేశ తీరంలో ఓ ఇరాన్ యుద్ధ నౌక మునిగిపోతున్నట్లు శ్రీలంక ప్రకటించిన విషయం తెలిసిందే. అందులోని 32 మందిని రక్షించి.. ఆస్పత్రిలో చేర్చినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఆ నౌకలో 180 మంది ఉన్నట్లు సమాచారం ఉందని చెప్పారు. మరోవైపు.. ఘటనాస్థలంలో ఇప్పటివరకు 87 మృతదేహాలను గుర్తించినట్లు శ్రీలంక నౌకాదళం తెలిపింది.

## మాదిగలకు రాజ్యసభ సీటు ఇవ్వండి

### రాహుల్‌కు మంద కృష్ణమాదిగ లేఖ



**వరంగల్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

రాజ్యసభ ఎన్నికల్లో మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణలో భర్తీకాబోతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానం మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సీ స్థానాలైన పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాల్లో కూడా మాదిగలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో మాదిగలకు ప్రాతినిధ్యం లేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు రాజ్యసభ స్థానాల్లో ఓ స్థానమైనా మాదిగలకు అవకాశం కల్పించాలని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# 99 రోజుల పాటు 'ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక'

### కార్యక్రమం విజయవంతంపై సి.ఎస్ టెలీ కాన్ఫరెన్స్

**హైదరాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

మార్చి 6 నుంచి ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుజిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పంచాయితీ రాజ్, గ్రావిణాభివృద్ధి శాఖ స్పెషల్ సి.ఎస్. సంజయ్ కుమార్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా, మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి టి .కె. శ్రీదేవి, ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తదితరులు ఈ టెలీ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ.ఎస్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రజా పాలన..ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టే ఈ కార్యక్రమ నిర్వహణపై ఉమ్మడి జిల్లా కేంద్రంలో జిల్లా ఇన్చార్జి మంత్రితో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమావేశానికి జిల్లాలోని ప్రముఖ ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. ఈనెల 12 వ తేదీన ఆయా జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు , సర్పంచులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని అన్నారు. ఇందుకుగాను పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాయని అన్నారు. ఈ 99 రోజుల ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామ, మండల, నియోజక వర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని మరోసారి తెలిపారు. దీనికి సంబంధించి ఎప్పటికప్పుడు తగు మార్గ దర్శకాలను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.




# డీఎంకెతో కుదిరిన సీట్ల పంపకం

### కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ.. ఒక రాజ్యసభ సీటు

**చెన్నై, మార్చి4:**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో చిరకాల భాగస్వామ్య పక్షమైన డీఎంకేతో కాంగ్రెస్ మరోసారి కలిసి పోటీ చేయడం ఖాయమైంది. సీట్ల పంపకాల్లో భాగంగా కాంగ్రెస్‌కు 28 అసెంబ్లీ సీట్లతో పాటు ఒక రాజ్యసభ సీటును డీఎంకే ఆఫర్ చేసింది. ఇందుకు కాంగ్రెస్ సుముఖత వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల అంశంపై డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌తో కూడా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఫోనులో మాట్లాడినట్టు చెబుతున్నారు. తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలు ఉండగా, డీఎంకేతో కూటమిలో భాగంగా 30 సీట్లకు తగ్గేది లేదని కాంగ్రెస్ పట్టుబడుతూ వచ్చింది. దీంతో సీట్ల పంపకాలపై పరిష్కారానికి డీఎంకేతో సంప్రదింపులు జరిపే బాధ్యతను కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరానికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది. కాగా, తమిళనాడు ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ తొలిసారి ఎన్నికల బరిలోకి దిగనుంది. డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు ఆప్ నిర్ణయం తీసుకుంది. సీట్ల పంపకాలపై ఆ పార్టీతో చర్చలు జరుపుతోంది. దీనిపై తమిళనాడు ఆప్ కన్వీనర్ ఎసఏఎన్ వశీగరణ్ విడియాతో మాట్లాడుతూ, డీఎంకే సమన్వయ కమిటీని కలిసామని, కొన్ని సీట్లు అడిగామని చెప్పారు. బీజేపీని అడ్డుకోవడానికి బలమైన కూటమి అవసరమన్నారు. గత పర్యాయం పార్లమెంటు ఎన్నికల్లో బలమైన విపక్ష కూటమి ఏర్పడిందని, అందులో ఆప్ కూడా ఉందని గుర్తుచేశారు. తమిళనాడులో డీఎంకేతో పొత్తుతో ముందుకు వెళ్లాలనుంటున్నామనీ, కేజీవ్రాల్ సైతం ఎంకే స్టాలిన్‌తో మాట్లాడతారని, కచ్చితంగా తమ పార్టీకి గణనీయమైన సీట్లు దక్కుతాయని ఆశిస్తున్నామని చెప్పారు. దక్షిణాదిన ఆప్ భారీ ఓపినింగ్స్ రాబట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# జైలు నుంచి విడుదలైన బాల్క సుమన్

### క్యాతన్‌పలల్లిలో మంత్రి వివేక గూండాగిరీ

### మీడియా ముందు బాల్క సుమన్ ఆరోపణలు

**ఆదిలాబాద్, మార్చి4 (క్విక్ టుడే న్యూస్):**

బీఆరఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదిలాబాద్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నిక సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సహా బీఆరఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులో జిల్లా సెషన్స్ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేయడంతో ఆయన బయటకొచ్చారు. బాల్క సుమన్‌తో పాటు రాజారెడ్డి, అనిల్, లక్ష్మీకాంత్ బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ విడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సందర్భంగా క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని తెలిపారు. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌ను ఎలా పంపించారని అడిగితే పోలీసులు తమపై లాఠీ చార్జి చేశారని పేర్కొన్నారు. వాళ్లు దాడి చేస్తే.. మాపైనే రివర్స్‌లో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ ఘటనలో 22 మందిపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో కేవలం 7 స్థానాల్లో మాత్రమే గెలిచిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ పీఠం ఎలా వస్తుందని మండిపడ్డారు. ప్రజా తీర్పును మంత్రి వివేక్ గౌరవించడం లేదని విమర్శించారు. జిల్లాలోని కలెక్టర్ నుంచి తహశీల్దార్ వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగుల్లా కాకుండా విశాఖ ఇండస్ట్రీస్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో వికృత క్రీడ ప్రారంభించారని బాల్క సుమన్ అన్నారు. జైలు లోపల కూడా తమను ఇబ్బంది పెట్టారని వెల్లడించారు. నిన్న హోలీ, ఇవాళ నా కొడుకు పుట్టిన రోజు.. ఈ టైమ్‌లో నన్ను ఇంట్లో లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆరఎస్ పాలనలో ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు దిగలేదని తెలిపారు. అందర్నీ కలుపుకుపోయాం తప్ప.. కక్ష సాధింపు చేయలేదని స్పష్టం చేశారు. నన్ను జైలులో పెట్టారు కదా.. ఇప్పుడు కడుపు మంట తగ్గిందని అనుకుంటున్నా అని అన్నారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నికను ఇప్పటికైనా సవ్యంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.





# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

## సీఐ సర్వయ్య

**మహబూబాబాద్ మార్చి 4**


మహబూబాబాద్ జిల్లా కురవి మండల పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన కురవి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్ల సమావేశంలో సీఐ సర్వయ్య ప్రధానంగా ప్రసంగించారు.గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, నేరాల నియంత్రణలో వాటి పాత్ర ఎంతో కీలకమని వివరించారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని సీఐ సర్వయ్య పేర్కొన్నారు. ఏదైనా నేరం జరిగి సీసీ కెమెరాలో నమోదైతే, ఆ దృశ్యాలు న్యాయస్థానంలో బలమైన సాక్ష్యాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతున్నదని వెల్లడిం చారు.గ్రామాల్లో భద్రతా వాతావరణాన్ని మెరుగుపరచాలంటే ప్రతి సర్పంచ్ తమ వంతు బాధ్యతగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సీఐ సర్వయ్య సూచించారు. ప్రజల సహకారంతో గ్రామాలను మరింత సురక్షిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్సై గంద్రాతి సతీష్, ఎస్సై జయ కుమార్





## పెద్ది రయ్ రయ్ రారా
# పాటకు భారీగా లైక్స్

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సన దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విలేజ్ బ్యాక్‌డ్రాప్, ఎమోషన్, మాస్ ఎలిమెంట్స్ కలయికతో రూపొందుతున్న ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ 'రై రై రా రా' లిరికల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి రికార్డులు సృష్టిస్తోంది. ఈ పాటకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చి స్వయంగా ఆలపించడం విశేషం. అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం మాస్, మోటివేషనల్ టచ్‌తో ఆకట్టుకుంటోంది. జానీ మాస్టర్ రూపొందించిన కొరియోగ్రఫీ ఈ సాంగ్‌కు హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రామ్ చరణ్ వేసిన గ్రేస్‌ఫుల్ స్టెప్పులు, ఫాస్ట్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. కొందరు అభిమానులు ఆయన డ్యాన్స్‌ను 'చిరుత' రోజుల్ని గుర్తు చేసేలా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఈ పాటపై మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రశంసలు కురిపించారు. 'రై రై రా రా' సాంగ్ ఎనర్జీ, ఎమోషన్, సినిమాటిక్ బ్రిలియన్స్‌తో అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. రామ్ చరణ్ డ్యాన్స్ తనను ఎంతో గర్వపడేలా చేసిందని, స్క్రీన్‌పై ఆయన గ్రేస్ ప్రత్యేకంగా మెరిసిందని వ్యాఖ్యానించారు. దర్శకుడు బుచ్చిబాబు సానా, ఏఆర్ రెహమాన్ సంగీతం, జానీ మాస్టర్ కొరియోగ్రఫీ, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, లిరిసిస్ట్ అనంత శ్రీరామ్ అందరి కృషి వల్లే ఈ సాంగ్ మరోస్థాయికి వెళ్లిందని అభినందించారు. ఈ ప్రశంసలకు బుచ్చిబాబు సానా భావోద్వేగంగా స్పందిస్తూ, మెగాస్టార్ నుంచి వచ్చిన మాటలు జీవితాంతం గుర్తుండిపోతాయని తెలిపారు. రికార్డుల విషయానికి వస్తే, విడుదలైన 24 గంటల్లోనే 'రై రై రా రా' లిరికల్ వీడియో 46.1 మిలియన్ వ్యూస్ సాధించి టాలీవుడ్‌లో అత్యధిక వ్యూస్ అందుకున్న లిరికల్ సాంగ్‌గా నిలిచింది. మాస్ బీట్, ఎనర్జిటిక్ ట్యూన్, రామ్ చరణ్ డ్యాన్స్ అన్నీ కలిసి ఈ రికార్డు సాధించడంలో కీలక పాత్ర పోషించాయి.అయితే టాప్ లిరికల్ వ్యూస్ జాబితాలో రెండో స్థానంలో కూడా 'పెద్ది' చిత్రానికే చెందిన 'చికిరి చికిరి' పాట 29.19 మిలియన్ వ్యూస్‌తో నిలవడం విశేషం.





## మణిపురి బూంగ్‌కు బ్రిటిష్ అకాడమీ అవార్డు

మణిపురి భాషలో తెరకెక్కిన 'బూంగ' చిత్రం ప్రతిష్టాత్మకమైన బ్రిటీష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ 2026 అవార్డుల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ చిత్రం 'బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ ఫిల్మ్' కేటగిరీలో విజేతగా నిలవడమే కాకుండా బాఫ్టా గెలుచుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ఈ అద్భుత విజయం తర్వాత మేకర్స్ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ప్రపంచ వేదికపై భారతీయ ప్రాంతీయ సినిమా సత్తాను చాటిన ఈ చిత్రం మార్చి 6న థియేటర్లలోకి రాబోతుంది. ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రముఖ నిర్మాతలు ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వానీ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించగా, లక్ష్మీప్రియ దేవి దర్శకత్వం వహించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే, మణిపూర్‌లోని ఒక మారుమూల గ్రామానికి చెందిన 'బూంగ' అనే చిన్నారి చుట్టూ కథ తిరుగుతుంది. తన తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలని తపించే ఆ బాలుడు, ఆమెకు ఇచ్చే అత్యంత విలువైన బహుమతి తన తండ్రిని తిరిగి ఇంటికి తీసుకురావడమేనని బలంగా నమ్ముతాడు. ఈ క్రమంలో తన స్నేహితుడితో కలిసి తండ్రి కోసం అతడు చేసే అన్వేషణ, ఆ ప్రయాణంలో ఎదురయ్యే అనుభవాలు ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తాయి. దర్శకురాలు లక్ష్మీప్రియ దేవి చిన్నపిల్లల అమాయకత్వాన్ని, వారిలోని స్వచ్ఛమైన ప్రేమను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించారు.

## సాంప్రదాయిని సుప్పిని సుద్దిపూసని
# ఓ మంచి చిత్రం

**నటుడు శివాజీ వెల్లడి**

శివాజీ, లయ మరోసారి నవ్వులు పంచేందుకు సిద్ధమయ్యారు. వారిద్దరూ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకుడు. 'ఈటీవీ విన' ఒరిజినల్ మూవీగా రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో శివాజీ మాట్లాడుతూ మన దేశంలో వినోదం అనగానే సినిమానే గుర్తుకొస్తుందన్నారు. ఈటీవీ విన్ నుంచి సినిమా వస్తుందంటే ఆడియన్స్‌లో ఆసక్తి రెట్టింపు అవుతుంది. వారికి మరింత వినోదం ఇవ్వడం కోసం ఈటీవీ విన్ ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.499కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్, ఎంపిక చేసిన మల్టీప్లెక్స్‌ల్లో రూ.799కే నాలుగు టికెట్స్‌తోపాటు లార్జ్ పాప్‌కార్న్ అందించాలని నిర్ణయించుకుంది. సినిమా అందరికీ చేరువకావాలనే ఈ ఆఫర్‌ను 'ఈటీవీ విన' బిజినెస్ హెడ్ సాయికృష్ణ ప్రకటించారు. సినిమా థియేటర్‌లలో పాప్‌కార్న్ అనేది చాలా పెద్ద ఇష్యూ.. దాన్ని ఈటీవీ విన్ సెట్ చేసేసింది. ఈ సినిమా కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది. కుటుంబసమేతంగా చూసి ఎంజాయ్ చేసే చిత్రమిది. నేను ఈ సినిమాకు ఖర్చు పెట్టాల్సింది అంతా కూడా స్క్రీన్ మీదే పెట్టాను. ఒక్కోసారి టీచర్‌లా ప్రవర్తించాను. అలా ఉండడానికి కారణం.. ఒక గొప్ప సంస్థ నన్ను నమ్మి నాకు ఓ బాధ్యత ఇచ్చినప్పుడు వాళ్లకు మంచి అవుట్‌పుట్ ఇవ్వాలి. అందుకే ఈ సినిమాకు మరింత కష్టపడి వర్క్ చేశాను. వాళ్లకు మాట ఇచ్చినట్లు మంచి చిత్రం తీశాను. ఈ ఆఫర్‌ను మాత్రం అందరూ గుర్తు పెట్టుకోండి అని అన్నారు.




## యశ్ టాక్సిక్ జూన్‌కి వాయిదా

యశ్ హీరోగా రానున్న తాజా సినిమా 'టాక్సిక్' గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఇది రూపొందుతోంది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనఅప్స' అనేది ఉప శీర్షిక. భారీ స్థాయిలో రూపొందుతోన్న ఈ చిత్రం వాయిదా పడింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ ఓ పోస్ట్ పెట్టింది. మొదట ఈ మూవీని మార్చి 19న విడుదల చేయాలని భావించారు. కానీ, ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ పరిస్ధితులు నెలకొన్న దృష్ట్యా దీన్ని జూన్ 4కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. 'మేం ఈ 'టాక్సిక'ను అన్ని భాషల్లో విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్‌లోనూ రిలీజ్ చేయాలి. ప్రస్తుతం పశ్చిమాసియాలో పరిస్థితులు అందరికీ తెలిసినవే. ఇలాంటి సమయంలో సినిమాను విడుదల చేయడం సరైన నిర్ణయం కాదు. అందుకే వాయిదా వేస్తున్నాం' అని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఇక ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజిబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా అలరించనున్నారు. మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. ఇటీవల విడుదలైన టీజర్ చర్చనీయాంశమైన విషయం తెలిసిందే.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com